

ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి

9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -176 | పేజీలు - 8 | వెల - 03/- | సోమవారం 5 అక్టోబర్ 2026

ఆసియా క్రీడలకు ఘన ముగింపు

- 85 పతకాలతో నాలుగో స్థానంలో భారత్



2లో

ఉక్రెయిన్‌లో భారత ఫార్మా సంస్థపై రష్యా డ్రోన్ దాడి

- ఒకరి మృతి.. భారీగా దెబ్బతిన్న కుసుమ్ గ్రూప్ ఔషధ తయారీ కేంద్రం



2లో

ప్రజా సమస్యలపై బీజేపీ ప్రజాప్రతినిధులు విఫలం

- బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు అసమర్థులు
- బీజేపీ నేతలకు ప్రజా సమస్యలు పట్టవు
- రాష్ట్ర ప్రయోజనాలను గాలికొదిలిన బీజేపీ ప్రజాప్రతినిధులు
- బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలపై పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఫైర్
- ప్రజల కోసం పనిచేయలేని బీజేపీ నేతలు
- బీజేపీ ప్రజాప్రతినిధుల తీరుపై మహేశ్‌కుమార్ గౌడ్ ధ్వజం



హైదరాబాద్, అక్టోబర్ 04 (రిపబ్లిక్ న్యూస్): బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమయ్యా రని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించి నిధులు, అభివృద్ధి ప్రాజెక్టులు సాధించాల్సిన బాధ్యత బీజేపీ ప్రజాప్రతినిధులపై ఉందని, అయితే వారు ఆ బాధ్యతను విస్మరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు విఫలమయ్యారని ఆయన అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అభివృద్ధి పనులపై మిగతా2లో...

3డీ ప్రింటింగ్ తో పేదల ఇళ్లు..

చంద్రబాబు సర్కారు వినూత్న ముందడుగు

- రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం
- మరో 6 లక్షల ఇళ్ల మంజూరుకు కేంద్రమంత్రి హామీ
- బుర్రిపాలెంలో 3డీ ప్రింటింగ్ టెక్నాలజీతో పైలట్ ప్రాజెక్టు
- 2029 నాటికి పేదలందరికీ ఇళ్లు నిర్మిస్తామన్న సీఎం చంద్రబాబు
- ఏపీ గృహ నిర్మాణం దేశానికే రోల్ మోడల్ అన్న శివరాజ్‌సింగ్ చౌహాన్



తెనాలి అక్టోబర్ 04 (రిపబ్లిక్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ రంగంలో సరికొత్త అధ్యాయం మొదలైంది. అత్యాధునిక 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో వేగంగా, పటిష్టంగా, తక్కువ ఖర్చుతో ఇళ్లను నిర్మించే బృహత్తర కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2029 నాటికి రాష్ట్రంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదనే లక్ష్యంతో, ఏకంగా 9 లక్షల ఇళ్లను నిర్మించి పేదలకు పట్టాభిషేకం చేయాలని సంకల్పించింది. ఈ మహాయజ్ఞంలో భాగంగా గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని బుర్రిపాలెంలో రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఆదివారం శంకుస్థాపన చేశారు.ఈ గృహ నిర్మాణ యజ్ఞంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీ. దేశంలోనే మిగతా2లో...

కులగణన కోసం ప్రజా ఉద్యమం

- బీసీలకు జనాభా ప్రాతిపదికన హక్కులుద కల్పించాలి: మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, అక్టోబర్ 04 (రిపబ్లిక్ న్యూస్): దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి బీసీలకు జనాభా ప్రాతిపదికన హక్కులు, అవకాశాలు కల్పించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. కులగణన కోసం ప్రజా ఉద్యమాన్ని మరింత మిగతా2లో...

తెలంగాణలో శ్వేత విప్లవానికి అమూల్ ఊతం

- రూ.400 కోట్లతో సాబర్ డెయిరీ ప్లాంట్..
- 18 నెలల్లో పూర్తి చేస్తాం: కిషన్‌రెడ్డి



మెదక్, అక్టోబర్ 04 (రిపబ్లిక్ న్యూస్): పాల ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే ముందంజలో ఉందని, తెలంగాణ కూడా శ్వేత విప్లవంలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం బ్రాహ్మణపల్లిలో అమూల్ సంస్థకు చెందిన సాబర్ డెయిరీ అత్యాధునిక పాల పరిశ్రమకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా పాడి రైతులతో ముఖాముఖి నిర్వహించి పాడి రంగ అభివృద్ధి, సహకార వ్యవస్థ బలోపేతంపై మాట్లాడారు.**రూ.400 కోట్లతో భారీ పరిశ్రమ** మిగతా2లో...



సూపర్ ఇంటెలిజెన్స్ ఫోర్స్ ఏర్పాటు

అమెరికా ఆధిపత్యమే లక్ష్యం.. ట్రంప్ కీలక నిర్ణయం

వాషింగ్టన్, అక్టోబర్ 04 (రిపబ్లిక్ న్యూస్): కృత్రిమ మేధస్సు రంగంలో అమెరికా ఆధిపత్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. 'సూపర్ ఇంటెలిజెన్స్ ఫోర్స్' పేరుతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. మిగతా2లో...

రూ.30 కోట్ల వ్యయంతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా

- నేడు కడప జిల్లాలో చంద్రబాబు, పవన్ పర్యటన
- రాష్ట్రవ్యాప్తంగా 27.36 లక్షల కొత్త కుళాయి కనెక్షన్లు ఇవ్వడమే లక్ష్యం
- ప్రొద్దుటూరులో పథకం ప్రారంభించి, బహిరంగ సభలో ప్రసంగించనున్న నేతలు



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న 'అమరజీవి జలధార' (జల్ జీవన్ మిషన్) పథకానికి సోమవారం శ్రీకారం చుట్టనున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రేపు (అక్టోబరు 5) కడప జిల్లాలోని ప్రొద్దుటూరులో పర్యటించనున్నారు. వీరిద్దరూ కలిసి ఈ భారీ తాగునీటి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించి, జాతికి అంకితం చేస్తారు.అధికారిక షెడ్యూల్ ప్రకారం, సోమవారం ఉదయం 11:20 గంటలకు చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రొద్దుటూరులో జల్ జీవన్ మిషన్‌కు మిగతా2లో...



బడ్జెట్ అంచనాలకు దూరంగా తెలంగాణ రాబడులు

- మూడేళ్లుగా అంచనాల కంటే తక్కువగా వాస్తవ వసూళ్లు

హైదరాబాద్, అక్టోబర్ 04 (రిపబ్లిక్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వ ఆదాయ వసూళ్లు బడ్జెట్‌లో వేసుకున్న అంచనాలకు గణనీయంగా దూరంగా ఉంటున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 202223 నుంచి 202425 వరకు వరుసగా మూడు ఆర్థిక సంవత్సరాల్లోనూ అంచనాల కంటే వాస్తవ రాబడులు మిగతా2లో...

మిగతా2లో...

తెలంగాణలో శ్వేత విప్లవానికి అమూల్ ఊతం

(మొదటి పేజీ తరువాయి)

తూప్రాన్‌లో సుమారు రూ.400 కోట్ల పెట్టుబడితో సాబర్ డెయిరీ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించనున్న ఈ పరిశ్రమను 18 నెలల్లో అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. స్థానికంగా పాడి రైతుల నుంచి పాలను సేకరించి వాటికి విలువ జోడించడం ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం లభించేలా ఈ పరిశ్రమ దోహదపడుతుందని వివరించారు.ప్లాంట్ ద్వారా పాలు, పెరుగు, మజ్జిగ, లస్సీ, పనీర్, ఐస్‌క్రీమ్, నెయ్యి తదితర పాల ఉత్పత్తులను తయారు చేయనున్నారు. పాలకు స్థానికంగానే విలువ జోడించి మార్కెటింగ్ చేయడం వల్ల పాడి రైతులకు మరింత మెరుగైన మార్కెట్ అవకాశాలు లభిస్తాయని అధికారులు తెలిపారు.**రైతులు సహకార సంఘాలుగా ఏర్పడాలి** గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సహకార వ్యవస్థ ఎంతో కీలకమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామాల్లో రాజకీయ జోక్యంతో బలహీనపడిన సహకార సంఘాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులంతా కలిసికట్టుగా పాల సహకార సంఘాలను ఏర్పాటు చేసుకుని తమ ఉత్పత్తులకు మెరుగైన ధరలు పొందాలని సూచించారు. మధ్యవర్తులపై ఆధారపడకుండా రైతులే సంఘాల ద్వారా పాలు సేకరించి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ చేపట్టే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు.

తెలంగాణలో 1,525 కొత్త పాల సహకార సంఘాలు దేశవ్యాప్తంగా శ్వేత విప్లవాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని కేంద్ర మంత్రి తెలిపారు. 2029 నాటికి దేశంలో 75 వేల కొత్త పాల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంలో భాగంగా తెలంగాణలో 1,525 కొత్త సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. వీటి ద్వారా పాడి రైతులకు మార్కెట్ అవకాశాలు పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని అన్నారు.**మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు** సాబర్ డెయిరీ ప్లాంట్ ఏర్పాటుతో స్థానిక యువతతో పాటు మహిళలకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని కిషన్‌రెడ్డి తెలిపారు. పాడి పరిశ్రమ ద్వారా రైతులకు వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయ మార్గం ఏర్పడుతుందని చెప్పారు. మహిళా సంఘాలు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని పశువులను కొనుగోలు చేసి పాల ఉత్పత్తిని పెంచుకోవచ్చని సూచించారు. దీనివల్ల మహిళల ఆర్థిక స్వావలంబనకు కూడా తోడ్పాటు అందుతుందని పేర్కొన్నారు.

పరిశ్రమలకు పూర్తి సహకారం తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. పాడి రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో డెయిరీ పరిశ్రమలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అమూల్ సంస్థకు తెలంగాణలో మంచి అవకాశాలు ఉన్నాయని, పాడి రైతులకు ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.సాబర్ డెయిరీ ప్లాంట్ ఏర్పాటుతో మెదక్ జిల్లాలో పాడి రంగానికి కొత్త ఊపు వస్తుందని, రైతుల ఆదాయం పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని ప్రజాప్రతినిధులు, అధికా రులు ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో శ్వేత విప్లవాన్ని మరింత బలోపేతం చేయడంలో ఈ పరిశ్రమ కీలక మైలురాయిగా నిలుస్తుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

3డీ ప్రింటింగ్ తో పేదల ఇళ్లు..

(మొదటి పేజీ తరువాయి)

ఈ సాంకేతికతను వినియోగిస్తున్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ, రూర్కీలోని సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీబీఆర్ఐ) సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం బుర్రిపాలెంలో రూ.14 కోట్ల వ్యయంతో 177 ఇళ్లను పైలట్ ప్రాజెక్టుగా నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్టును సందర్శించిన సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి చౌహాన్‌లకు అధికారులు టెక్నాలజీ గురించి వివరించారు. ఈ విధానంలో కేవలం 10 రోజుల్లోనే ఒక ఇంటి నిర్మాణం పూర్తి చేయవచ్చని, ఇది ఎంతో పటిష్టంగా ఉంటుందని తెలిపారు. ఈ ఇళ్లలో బయటి వాతావరణంతో పోలిస్తే ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుందని, ఇది పేదలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో చేపడుతున్న ఈ 3డీ గృహ నిర్మాణం దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తుందని శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రశంసించారు.

అనంతరం జరిగిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. పేదలకు సొంతిల్లు వారి ఆత్మగౌరవాన్ని పెంచుతుందని, ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తున్నామని



తెలిపారు. రాష్ట్రానికి సాధారణ కోటా కింద 75 వేల ఇళ్లు మాత్రమే ఉండగా, తన విజ్ఞప్తి మేరకు కేంద్రం 3 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని చెప్పారు. ఈ 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలోపే మరో 3 లక్షలు, వచ్చే ఏడాది ఇంకో 3 లక్షల ఇళ్లను మంజూరు చేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని, మొత్తంగా 9 లక్షల ఇళ్లకు కేంద్రం సహకరిస్తోందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో 6 లక్షల ఇళ్లను రద్దు చేశారని, నివాసయోగ్యం కాని ప్రదేశాల్లో స్థలాలు ఇచ్చి పేదలను మోసం చేశారని విమర్శించారు.

కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.. విజనరీ నేత చంద్రబాబు నాయకత్వంలో ఏపీ ఇక "మైనింగ్ ఆంధ్రా, అడ్వాన్స్‌డ్ ఆంధ్రా, అచీవింగ్ ఆంధ్రా"గా మారబోతోందని కొనియాడారు. పేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న చంద్రబాబు సంకల్పం గొప్పదని ప్రశంసించారు. ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు అందిస్తున్నారని, రాష్ట్రంలోని అక్కచెల్లెళ్లు, అన్నదమ్ములు సుఖంగా ఉండాలనే విధానంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి చౌహాన్.. ఒక లబ్ధిదారురాలి ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి, వారికి నూతన వస్త్రాలు అందించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి మొక్కలు నాటారు. వేదికపై లక్ష్మీ అనే మహిళకు ఇంటి పట్టాను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఎల్‌బీసీ పనుల్లో వేగం.. 2028 జూన్ నాటికి నీటి లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఎదురైన సాంకేతిక సమస్యలు, పనుల్లో ఏర్పడిన అంతరాయాలను అధిగమిస్తూ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని వివరించారు.మొత్తం 43.968 కిలోమీటర్ల ప్రధాన టన్నెల్‌లో ఇప్పటికే సుమారు 79 శాతం పనులు పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. ఇంకా 9.1 కిలోమీటర్ల మేర పనులు మిగిలి ఉన్నాయని చెప్పారు. మిగిలిన పనులను కూడా వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులు, ఇంజినీర్లకు తగిన సూచనలు చేస్తున్నట్లు తెలిపారు.

ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తయితే నల్లగొండతో పాటు పరిసర ప్రాంతాల్లో సాగు, తాగునీటి అవసరాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రాజెక్టు ద్వారా 30 టీఎంసీలకు పైగా నీటిని అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

కరువు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు అందించడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు కూడా ప్రాజెక్టు దోహదపడుతుందని చెప్పారు.టన్నెల్ పనుల్లో భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సాంకేతిక నిపుణుల సూచనల మేరకు ఆధునిక పద్ధతులను వినియోగిస్తూ పనులు చేపడుతున్నట్లు వివరించారు. నిర్మాణ సమయంలో కార్మికులు, ఇంజినీర్ల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తయిన తర్వాత ఈ ప్రాంత రైతులకు సాగునీటి లభ్యత మరింత మెరుగుపడుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు, రైతులకు ప్రయోజనం చేకూర్చేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

వెయ్యి రోజులు దాటినా ఆరు గ్యారెంటీలు అమలు కాలేదు

● కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు..

మైనారిటీల సంక్షేమంపై నిలదీత



సిద్దిపేట జిల్లా, (రిపబ్లిక్ న్యూస్)అక్టోబర్ 04: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు దాటినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు దాటినా వాటిని ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు.గజ్వేల్‌లో నిర్వహించిన తెలంగాణ తురక కాశ సంక్షేమ కార్యక్రమంలో పాల్గొన్న హరీశ్‌రావు 90 మంది కాశ కార్మికులకు రాతి కోత యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీలకు ప్రతి సంవత్సరం రూ.4 వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి రూ.1,800 కోట్ల వరకు ఖర్చు చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కేటాయింపులు, ఖర్చులను తగ్గించిందని ఆరోపించారు.**మైనారిటీ సంక్షేమంపై ప్రశ్నలు** మైనారిటీ గురుకులాల నిర్వహణ సక్రమంగా లేదని హరీశ్‌రావు ఆరోపించారు. విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని, విదేశీ విద్య కోసం మైనారిటీ విద్యార్థులకు అందాల్సిన ఉపకార వేతనాలు సకాలంలో అందడం లేదని అన్నారు. మైనారిటీ కార్పొరేషన్ ఉద్యోగులకు నెలలుగా, ఉర్దూ అకాడమీ ఉద్యోగులకు ఏడాదిగా జీతాలు అందడం లేదని ఆయన పేర్కొన్నారు. మైనారిటీ సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

కవితో తెలంగాణ అల్లాడుతోంది..

ప్రభుత్వం వెంటనే స్పందించాలి

● కరువు మండలాలను ప్రకటించి రైతులను ఆదుకోవాలి: కవిత



హైదరాబాద్, (రిపబ్లిక్ న్యూస్) అక్టోబర్ 04: తెలంగాణలో కరవు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షు రాలు కవిత ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని, పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.తక్షణమే కరువు మండలాలను ప్రకటించి రైతులకు అవసరమైన సహాయం అందించాలని కవిత డిమాండ్ చేశారు. ప్రత్యేక మంత్రివర్గ సమావేశం నిర్వహించి కరవు పరిస్థితులపై సమగ్రంగా చర్చించాలని కోరారు. భూగర్భ జలాలు పడిపోవడంతో సాగు, తాగునీటి సమస్యలు తీవ్రతరం అవుతున్నాయని పేర్కొన్నారు.కృష్ణా జలాల వినియోగం, సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె సూచించారు. నార్లాపూర్ రిజర్వాయర్ పనులను పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితుల్లో రైతులకు, భూగర్భ జలాల పెంపునకు ప్రయోజనం కలిగేదని కవిత పేర్కొన్నారు.

ఆసియా క్రీడలకు ఘన ముగింపు

నాగోయా, (రిపబ్లిక్ న్యూస్)అక్టోబర్ 04:జపాన్‌లోని ఐచినాగోయాలో సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు జరిగిన 20వ ఆసియా క్రీడలు ఆదివారం ఘనంగా ముగిశాయి. నాగోయా సిటీ మిజుహో పార్క్ అథ్లెటిక్ స్టేడియంలో నిర్వహించిన ముగింపు వేడుకల్లో క్రీడాకారుల పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ క్రీడల్లో భారత క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచి మొత్తం 85 పతకాలు సాధించారు. ఇందులో 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్య పతకాలు ఉన్నాయి. దీంతో పతకాల పట్టికలో భారత్ నాలుగో స్థానంలో నిలిచింది. షూటింగ్, అథ్లెటిక్స్, బాక్సింగ్, హాకీ, ఆర్చరీ, రెజ్లింగ్ తదితర క్రీడాంశాల్లో భారత క్రీడాకారులు సత్తా చాటారు.ముగింపు వేడుకల్లో తదుపరి ఆసియా క్రీడల ఆతిథ్య బాధ్యతలను ఖతార్‌కు అప్పగించారు. 2030లో 21వ ఆసియా క్రీడలు దోహాలో జరగనున్నాయి. క్రీడాస్ఫూర్తి, అద్భుత ప్రదర్శనలతో సాగిన ఐచినాగోయా ఆసియా క్రీడలు ఘనంగా ముగిశాయి.

ఉక్రెయిన్‌లో భారత ఫార్మా సంస్థపై రష్యా డ్రోన్ దాడి

సుమీ, (రిపబ్లిక్ న్యూస్)అక్టోబర్ 04:ఉక్రెయిన్‌లోని సుమీ ప్రాంతంలో భారత మూలాలున్న కుసుమ్ గ్రూప్‌కు చెందిన ఔషధ తయారీ కేంద్రంపై రష్యా డ్రోన్లు దాడి చేశాయి. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, పలువురు గాయపడినట్లు సమాచారం. డ్రోన్ దాడిలో ఫార్మా సంస్థ ప్రధాన భవనం భారీగా దెబ్బతిన్నట్లు అంతర్జాతీయ వార్తా సంస్థలు వెల్లడించాయి.ఈ దాడిని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ తీవ్రంగా ఖండించారు. సైనిక స్థావరం కాని ఔషధ సంస్థను లక్ష్యంగా చేసుకోవడం దారుణమని పేర్కొన్నారు. ఔషధాలు, వైద్య సామగ్రి నిల్వ చేసే కేంద్రంపై దాడి జరగడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు.కుసుమ్ గ్రూప్ 1994లో భారతదేశం నుంచి ఉక్రెయిన్‌కు ఔషధాల ఎగుమతులతో కార్యకలాపాలు ప్రారంభించింది. 2009లో సుమీలో ఔషధ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. తాజా దాడితో సంస్థకు భారీ ఆస్తి నష్టం వాటిల్లినట్లు సమాచారం. నష్టం విలువ కనీసం రూ.400 కోట్ల వరకు ఉండొచ్చని అంచనాలు వెలువడ్డాయి.

సూపర్ ఇంటెలిజెన్స్ ఫోర్స్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న అత్యాధునిక కృత్రిమ మేధస్సు సాంకేతికతలో అమెరికా ముందంజలో ఉండేలా ఈ బృందం పనిచేయనుంది.ఈ ప్రత్యేక బృందానికి నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జే క్లేటన్ నేతృత్వం వహించనున్నారు. ఫెడరల్ ట్రేడ్ కమిషన్ చైర్మన్ ఆండ్రూ ఫెర్గూసన్, రక్షణ శాఖకు చెందిన ఉన్నతాధికారులు సహా పలువురు ఇందులో కీలక బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ బృందం నేరుగా అధ్యక్షుడు ట్రంప్, వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌కు నివేదించనుంది.ప్రపంచ సూపర్ ఇంటెలిజెన్స్ రంగంలో అమెరికా నాయకత్వాన్ని కొనసాగించడం, సాంకేతికతను ప్రజల ప్రయోజనాలకు ఉపయోగించడం ఈ బృందం ప్రధాన లక్ష్యమని ట్రంప్ తెలిపారు. కృత్రిమ మేధస్సు అభివృద్ధిలో చైనాతో పోటీ నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది. జాతీయ భద్రత, ఆర్థికాభివృద్ధి, సాంకేతిక పురోగతికి అనుగుణంగా వ్యూహాలను రూపొందించడంపై బృందం దృష్టి పెట్టనుంది.

బడ్జెట్ అంచనాలకు దూరంగా తెలంగాణ రాబడులు

(మొదటి పేజీ తరువాయి)

తక్కువగా నమోదయ్యాయి.202223లో ప్రభుత్వం రూ.1.93 లక్షల కోట్ల రాబడిని అంచనా వేయగా.. వాస్తవంగా రూ.1.59 లక్షల కోట్లు మాత్రమే సమకూరాయి. 202324లో రూ.2.16 లక్షల కోట్ల అంచనాకు గాను రూ.1.69 లక్షల కోట్లు, 202425లో రూ.2.21 లక్షల కోట్ల అంచనాకు గాను రూ.1.67 లక్షల కోట్ల రాబడి మాత్రమే నమోదైంది.ప్రధానంగా కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు, సహాయ నిధులు, అలాగే పన్నేతర ఆదాయాల్లో అంచనాలువాస్తవ వసూళ్ల మధ్య భారీ వ్యత్యాసం కనిపించింది. 202425లో గ్రాంట్ల రూపంలో రూ.21,636 కోట్ల రాబడిని అంచ నా వేయగా.. రూ.7,913 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. పన్నేతర ఆదాయంలోనూ అంచనా లకు అనుగుణంగా వసూళ్లు జరగలేదు.వరుసగా అంచనాలు, వాస్తవ రాబడుల మధ్య వ్యత్యాసం కొన సాగడం రాష్ట్ర ఆర్థిక నిర్వహణపై ప్రభావం చూపే అంశంగా మారింది. ప్రస్తుత ఆర్థిక సంవత్స రానికి కూడా తెలంగాణ ప్రభుత్వం రూ.2.41 లక్షల కోట్ల రెవెన్యూ రాబడిని అంచనా వేసింది.

ప్రజా సమస్యలపై బీజేపీ ప్రజాప్రతినిధులు విఫలం

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై మాట్లాడకుండా రాజకీయ విమర్శలకే పరిమితం కావడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతోందని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. బీజేపీ నేతల తీరును ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో ప్రజలే తగిన సమాధానం చెబుతారని అన్నారు.

కులగణన కోసం ప్రజా ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

విస్తృతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన బీసీల బహిరంగ సభలో మంత్రి పొన్నం మాట్లాడారు.తెలంగాణలో ఇప్పటికే సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహించి వివరాలను సేకరించామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశవ్యాప్తంగా కూడా బీసీల జనాభాను శాస్త్రీయంగా లెక్కిస్తేనే వారికి విద్య, ఉద్యోగాలు, రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యంలో సముచిత అవకాశాలు కల్పించేందుకు వీలుంటుందని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జనగణనలో బీసీ, ఓబీసీలకు ప్రత్యేకంగా కాలమ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కోరిందని మంత్రి తెలిపారు. గతంలో సరైన కుల వివరాల నమోదు లేకపోవడంతో సేకరించిన సమాచారం ఉపయోగపడని పరిస్థితి ఏర్పడిందని, భవిష్యత్‌లో అలాంటి సమస్యలు రాకుండా శాస్త్రీయ పద్ధతిలో కులాల వారీగా జనాభాను నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు.బీసీల హక్కుల కోసం ప్రజలు, బీసీ సంఘాలు, ప్రజాప్రతినిధులు కలిసి ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. జనాభా లెక్కలు స్పష్టంగా ఉంటేనే సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, సంక్షేమ విధానాలను సమర్థంగా అమలు చేయగలమని ఆయన పేర్కొన్నారు.

రూ.30 కోట్ల వ్యయంతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా

సంబంధించిన ప్రత్యేక శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విధానాలు, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలపై వారు ప్రజలకు వివరించే అవకాశం ఉంది. నేతల పర్యటన నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. ఇందుకోసం సుమారు రూ.30,156 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించింది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 27.36 లక్షల కొత్త గృహ కుళాయి కనెక్షన్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ముఖ్యంగా, తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడిచివెళ్లే గ్రామీణ మహిళల కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపడమే ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం స్పష్టం చేసింది. టీడీపీ–జనసేన కూటమి ప్రభుత్వంలో ఇది ఒక కీలకమైన గ్రామీణ సంక్షేమ కార్యక్రమంగా నిలవనుంది.

రేణిగుంట పోలీసుల చొరవతో తప్పిపోయిన

ఇద్దరు బాలుర ఆచూకీ లభ్యం

రేణిగుంట: అక్టోబర్ 4 (రిపబ్లిక్ న్యూస్)



రేణిగుంట పట్టణంలో తీవ్ర కలకలం రేపిన బాలుర అదృశ్యం ఉదంతం సుఖాంతమైంది. పోలీసుల అప్రమత్తత, క్షేత్రస్థాయిలో వేగవంతమైన విచారణ కారణంగా ఒక్క రోజులోనే ఇద్దరు పిల్లల ఆచూకీ లభించింది. రేణిగుంట బుగ్గ వీధికి చెందిన జి. పాండురంగ (12) మరియు పి. గణేష్ రెడ్డి (15) అనే ఇద్దరు బాలురు అక్టోబర్ 02, 2026 న అదృశ్యమయ్యారు. పిల్లలు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు వెంటనే రేణిగుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన రేణిగుంట పోలీసులు వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, సాంకేతికత మరియు ప్రత్యేక బృందాల సహకారంతో గాలింపు చర్యలుముమ్మరం చేశారు.

మహబూబ్‌నగర్‌లో లభించిన ఆచూకీ...: పోలీసుల దర్యాప్తులో తేలిన సమాచారం ప్రకారం, నిన్న తప్పిపోయిన ఈ ఇద్దరు బాలురి ఆచూకీ రాత్రి 11:00 గంటలకు తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో లభించింది. సమాచారం అందిన వెంటనే రేణిగుంట పోలీస్ సిబ్బంది రాత్రికి రాత్రే అక్కడికి బయలుదేరి వెళ్లి, ప్రస్తుతం ఆ బాలురిని సురక్షితంగా తీసుకుని వస్తున్నారు.కేవలం ఒక్క రోజు వ్యవధిలో అప్రమత్తంగా వ్యవహరించి, రాత్రికి రాత్రే వేరే రాష్ట్రానికి వెళ్లి పిల్లలను క్షేమంగా తీసుకువస్తున్న రేణిగుంట పోలీసుల చొరవను స్థానికులు, బాలుర తల్లిదండ్రులు ఎంతగానో కొనియాడుతున్నారు. "శభాష్ రేణిగుంట పోలీస్" అంటూ సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

ఈనెల 7న, విజయవాడలో జరిగే దేవాలయ భూముల కౌలు,సాగుదారుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

పాములపాడు అక్టోబర్ 4 రిపబ్లిక్ న్యూస్:-



మండలంలో, అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని మండలాలలో ఎల్నీనో ప్రభావంతో వర్షాలు పడక దేవాలయ భూములు సాగు చేస్తున్న కౌలు రైతులు తీవ్రంగా నష్టపోవడంతో 2026, అక్టోబర్ 7వ తేదీన ఉదయం 10 గంటలకు, విజయవాడలోనీ, మాకినేని బసవపునయ్య విజ్ఞాన కేంద్రం నందు జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ ఏపీ కౌలు రైతుల సంఘం నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు డి.స్వామన్న, రైతు సంఘం జిల్లా నాయకులు, టి.వెంకటేశ్వరరావు, ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్.షేక్షా అలీ, తదితర ప్రజా సంఘాల నాయకులు కలిసి కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ కౌలు రైతుల సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు డి.స్వామన్న, రైతు సంఘం జిల్లా నాయకులు టి.వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్.షేక్షాఅలీ, కౌలు రైతు సంఘం నాయకుడు ఆనంద్ గౌడ్, తదితర నాయకులు మాట్లాడుతూ దేవాలయ భూములు సాగుదారుల సమస్యలు చాలా దారుణంగా ఉన్నాయని, ముందుగానే దేవాలయ వేలంపాటలో ఎకరా 20,000/– నుంచి 35 వేల వరకు వేలం పాట పాడి దక్కించుకోవడం కోవడం జరిగిందని, తీరా సాగుదారులు వర్షాలు పడక దేవాలయ భూములు సాగు చేయక తీవ్రంగా నష్టపోవడం జరిగిందని, దేవాలయ భూములు సాగు చేస్తున్న కౌలు రైతులకు, ఒక సంవత్సరం గుత్త రద్దుచేసి, తిరిగి వారిని కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు కార్డులు లేకపోయినా వాస్తవ సాగుదారులను గుర్తించి, నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

గుత్తి ఆర్ఎస్‌లో 10 నుంచి అంతర్రాష్ట్ర ఫుట్‌బాల్ టోర్నమెంట్

గుత్తి, అక్టోబర్ 4: (రిపబ్లిక్ న్యూస్)



గుత్తి ఆర్ఎస్ రైల్వే ఇన్‌స్టిట్యూట్ క్రీడా మైదానంలో ఈ నెల 10 నుంచి 12 వరకు అంతర్రాష్ట్ర ఇన్విటేషన్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం రైల్వే ఇన్‌స్టిట్యూట్ క్రీడా మైదానంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టోర్నమెంట్ వివరాలను వెల్లడించారు. గౌతమీపురి ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్‌డీటీ, రైల్వే ఇన్‌స్టిట్యూట్ సంయుక్తంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.(ప్రేమ్‌సూరి మెమోరియల్ ఇన్విటేషన్ ఫుట్‌బాల్ టోర్నమెంట్'లో విజేత జట్టుకు ట్రోఫీ, మెడల్స్‌తో పాటు రూ. 50 వేలు, రన్నరప్ జట్టుకు రూ. 25 వేల నగదు బహుమతి అందజేయనున్నట్లు నిర్వాహకులు నవీన్, సాల్మన్ రాజా, చాంద్‌బాషా తెలిపారు. గుత్తి ఆర్ఎస్‌కు చెందిన సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారులు వసంత్‌కుమార్ ((ప్రేమ్), సురేష్‌బాబు (ఫుట్‌బాల్ సూరి) జ్ఞాపకార్థం వారి మిత్రబృందం ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలు జట్లు పోటీల్లో పాల్గొనేందుకు పేర్లు నమోదు చేసుకున్నాయని గౌతమీపురి ఫుట్‌బాల్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన జట్లు విజయ్ (9985678208), మోహన్ (9052653405) నంబర్లలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

లయిన్స్ క్లబ్ జిల్లా గవర్నర్‌కు ఘన సన్మానం



గుత్తి అక్టోబర్ 4(రిపబ్లిక్ న్యూస్)

లయిన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వీరుపాక్షి రెడ్డిని గుత్తి కోట సంరక్షణ సమితి సభ్యులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని విరూపాక్షి ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు.వీరుపాక్షి రెడ్డి గత పదేళ్లుగా లయిన్స్ క్లబ్ ద్వారా కంటి వైద్య శిబిరాలు, కంటి ఆపరేషన్లు నిర్వహించడంతో పాటు పేదలకు చీరలు, దుప్పట్లు, తోపుడు బండ్లు, వీల్‌చైర్లు, విద్యార్థులకు పుస్తకాలు, వృద్ధులకు హ్యాండ్‌స్టిక్స్ అందిస్తూ సామాజిక సేవలు చేస్తున్నారని సభ్యులు తెలిపారు. గుత్తి కోట సంరక్షణ అధ్యక్షుడిగా కోట అభివృద్ధి, పరిరక్షణకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వీరుపాక్షి రెడ్డిని శాలువా, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు సి. విజయభాస్కర్, గౌరవ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, గౌరవ సలహాదారు ఎద్దుల సూర్యనారాయణరెడ్డి, మృత్యుంజయరావు, గంగన్న గారి ఓబులేసు, ప్రచార కార్యదర్శి గగారిన్, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు రుఖియా బేగం, నెహ జీలాన్, మక్బుల్, మహబూబ్ బాషా, సీనా, చైతన్య, డాక్టర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కాళికా మాత ఆలయం లో దసరా శరన్నవరాత్రుల మహోత్సవం.

ఆళ్లగడ్డ అక్టోబర్ 4రిపబ్లిక్ న్యూస్



ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప పారిశ్రామిక నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ కాళికామాత దేవస్థానము నందు ఈ నెల 11వ తేదీ నుండి 21వ తేదీ వరకునిర్వహించబడుతున్న దసరా శరన్నవరాత్రుల ఆహ్వాన పత్రికను కమిటీ సభ్యులుఆవిష్కరించారు11వ తేదీ కలశస్థాపనతో ప్రారంభించి 16 వ తేదీన బిందె సేవ, 18 వ తేదీన దుర్గాష్టమి, 20వ తేదీ విజయదశమి రోజున గ్రామోత్సవం,21వ తేదీ వసంతోత్సవం మరియు అన్నప్రసాద వితరణతో ఉత్సవాలు ముగుస్తాయని, ఈ నవరాత్రులలో ప్రతిరోజూ సాయంకాలం సాంస్కృతిక కార్యక్రమాలు జరుగునని అనంతరం అల్పాహారం ఏర్పాటు చేయబడినదని కావున భక్తులు ఈ నవరాత్రులలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ కాళికామాత వారి అనుగ్రహానికి పాత్రులుకాగలరని దేవస్థాన కమిటీఅధ్యక్షులుయద్దనపూడి శ్రీనివాసచార్యులు మరియు ఉపాధ్యక్షులు ముత్తలూరు సురేష్ ఆచార్యులు తెలియజేశారు.. ఈ కార్యక్రమం నందు కమిటీ గౌరవాధ్యక్షులు కోటేశ్వరరావు ఆచార్యులు, పెద్ద సుబ్బయ్య ఆచార్యులు, చిన్న పుల్లయ్య ఆచార్యులు, ప్రధాన కార్యదర్శి యాడికి గోపాలచార్యులు, క్యాషియర్ రామ్మోహన్ ఆచార్యులు, గుండ్లకుంట సుబ్బయ్య ఆచార్యులు, సుబ్రహ్మణ్యం ఆచార్యులు, దేవస్థాన పురోహితులు చంద్రశేఖర ఆచార్యులు, వెంకటేశ్వర ఆచార్యులు, పురుషోత్తమాచార్యులు, దేవ పూజ హరికృష్ణ ఆచార్యులు, మరియు దేవస్థాన మహిళా కమిటీ అధ్యక్షురాలు కమ్మరి విశాలక్ష్మి , ఉపాధ్యక్షురాలు పన్నీరు పుల్లమ్మ, ప్రధాన కార్యదర్శి హరీషా దేవి, సభ్యురాలు ఉదయభాను, సావిత్రమ్మ ,శ్రీదేవి, జమీల మొదలగువారు పాల్గొన్నారు.

మేనేజర్ తొలగింపు

భగ్గుమన్న మాల్ సిబ్బంది

విధులు బహిష్కరించి రోడ్డుపై బైఠాయింపు

తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్

చందన షాపింగ్ మాల్ వద్ద ఉద్రిక్తత

అనంతపురం క్రైమ్,అక్టోబర్ 04,(రిపబ్లిక్ న్యూస్)





మేనేజర్ తొలగింపు వ్యవహారం చందన షాపింగ్ మాల్ సిబ్బందిని ఆందోళనకు గురిచేసింది. తమ మేనేజర్‌ను ఎలాంటి కారణం లేకుండా విధుల నుంచి తొలగించారంటూ సిబ్బంది విధులు బహిష్కరించారు. అనంతరం మాల్ బయట రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. మేనేజర్‌ను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతపురం నగరంలోని సూర్య నగర్ 80 ఫీట్ రోడ్ లో ఉన్న చందన షాపింగ్ మాల్ లో ఆదివారం మేనేజర్ ను తొలగించడంతో మాల్ సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉద్యోగ విధుల్లో భాగంగా తమతో కలిసి పనిచేస్తున్న మేనేజర్‌ను అకస్మాత్తుగా తొలగించడాన్ని సిబ్బంది తప్పుబట్టారు.

జరుగుతున్న పరిణామాలు ఉన్నతాధికారులకు తెలియవా

తనను హతమార్చేందుకు కుట్ర జరుగుతోందని వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆరోపించారు. తన ఇంటి చుట్టూ సుమారు పది సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటిని అధికార పార్టీ ఎమ్మెల్యే వర్గానికి అనుసంధానించారని ఆయన పేర్కొన్నారు. తన కదలికలు, తాను ఎక్కడ ఉన్నది, ఏం చేస్తున్నది తెలుసుకునేందుకు తన గన్‌మెన్‌ను ట్రాప్ చేసే ప్రయత్నం తొలగింపునకు సరైన కారణం చెప్పకుండా నిర్ణయం తీసుకోవడం అన్యాయమని ఆరోపించారు. మేనేజర్‌కు న్యాయం జరిగే వరకు విధులకు హాజరుకాబోమని స్పష్టం చేశారు. సిబ్బంది ఒక్కసారిగా విధులను నిలిపివేసి మాల్ నుంచి బయటకు వచ్చారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.

ఉద్యోగుల సమస్యలను పరిగణనలోకి తీసుకోవాలి

మేనేజర్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ నినాదాలు చేశారు. దీంతో మాల్ పరిసరాల్లో కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.అందులో భాగంగా ఉద్యోగుల సమస్యలను యాజమాన్యం పరిగణనలోకి తీసుకోవాలని సిబ్బంది కోరారు. ఎలాంటి వివాదం ఉన్నా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, ఒక ఉద్యోగిని అకస్మాత్తుగా విధుల నుంచి తొలగించడం సరికాదని పేర్కొన్నారు. మేనేజర్ విషయంలో న్యాయం జరిగే వరకు తమ నిరసన కొనసాగిస్తామని తెలిపారు.సిబ్బంది ఆందోళనతో మాల్ వద్దకు పోలీసులు చేరుకున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

హతమార్చేందుకు కుట్ర

మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఆవేదన

ఇంటి చుట్టూ సీసీ కెమెరాలు

గన్‌మెన్‌ను ట్రాప్ చేసిన జేసి,అనుచర వర్గం

ఎస్పీ జగదీష్‌కు స్పందించాలి

పోలీసు వ్యవస్థ ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయాలి

మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి డిమాండ్

అనంతపురం క్రైమ్, అక్టోబర్ 04,(రిపబ్లిక్ న్యూస్)



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాడిపత్రిలో జేసి ప్రభాకర్ రెడ్డి, అతని అనుచర వర్గం దాడులు చేస్తూ భయాందోళనలను సృష్టిస్తోందని వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయాల్సిన పోలీసు వ్యవస్థ నిర్వీరమైందని మండిపడ్డారు. తమను హతమార్చేందుకు కుట్రపన్నారని... కుట్రలో భాగంగానే తమ ఇంటి చుట్టూ అనేక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి తమ కదలికలను ఏకంగా ఎమ్మెల్యే ఇంటికి, అతని ముఖ్య అనుచర వర్గానికి కనెక్షన్ ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం అనంతపురం రామ్ నగర్ లో ఉన్న పెద్దారెడ్డి స్వగృహంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.

జరుగుతున్న పరిణామాలు ఉన్నతాధికారులకు తెలియవా

తనను హతమార్చేందుకు కుట్ర జరుగుతోందని వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆరోపించారు. తన ఇంటి చుట్టూ సుమారు పది సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటిని అధికార పార్టీ ఎమ్మెల్యే వర్గానికి అనుసంధానించారని ఆయన పేర్కొన్నారు. తన కదలికలు, తాను ఎక్కడ ఉన్నది, ఏం చేస్తున్నది తెలుసుకునేందుకు తన గన్‌మెన్‌ను ట్రాప్ చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ వ్యవహారంపై జిల్లా ఎస్పీ జగదీష్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఇటీవల అర్ధరాత్రి తన ఇంటి వద్ద నిలిపిన కారును గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి అద్దాలు పగులగొట్టిన ఘటనను కూడా పెద్దారెడ్డి ప్రస్తావించారు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం ఇచ్చామని, కానిస్టేబుల్ ద్వారా నివేదిక తీసుకున్నారని చెప్పారు. తన భద్రత కోసం సుమారు 15 ఏళ్లుగా ఉన్న గన్‌మెన్‌ను తొలగించారని, ఇప్పుడు అదే వ్యవస్థలోని వ్యక్తుల ద్వారా తన కదలికలపై సమాచారం సేకరించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఇంటెలిజెన్స్, ఎస్‌బీ వంటి వ్యవస్థలు ఉన్నప్పుడు తన ఇంటి చుట్టూ జరుగుతున్న పరిణామాలు పోలీసు ఉన్నతాధికారులకు తెలియకుండా ఎలా ఉంటాయని ప్రశ్నించారు.

దాడులు జరుగుతున్నా చర్యలు కనిపించడం లేదు

తనకు, తన అనుచరులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. తాడిపత్రిలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.“ ఒక మాజీ ఎమ్మెల్యే ఇంటి చుట్టూ జేసి అనుచరులు తిరుగుతున్నా అది న్యూసెన్స్ కాదా “ అని ప్రశ్నించారు. అధికార యంత్రాంగం ఒక వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తోందన్న భావన ప్రజల్లో కలగకుండా ప్రజాస్వామ్యబద్ధంగా విధులు నిర్వహించాలని ఎస్పీని కోరారు.వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు నమోదు చేస్తున్నారని, మరోవైపు బహిరంగంగా దాడులు, పంచాయితీలు జరుగుతున్నా ఎక్కడ కూడా చర్యలు కనిపించడం లేదని పెద్దారెడ్డి ఆరోపించారు.

భయపెట్టి రాజకీయాలు చేయవచ్చనే ఆలోచన సరికాదు

తాడిపత్రిలో ఐదు నెలలుగా డీఎస్పీ లేకపోవడంపైనా ఆయన ప్రశ్నించారు. పైస్థాయి ఒత్తిళ్ల కారణంగా అధికారులు తాడిపత్రికి రావడం లేదని తనకు సమాచారం ఉందన్నారు. తాడిపత్రిలో మీరే ఫ్యాక్షనిజాన్ని ప్రోత్సహిస్తున్నారు. నాపైనా, నా కార్యకర్తలపైనా దాడులు జరుగుతున్నాయి. సాధారణ ప్రజలకు కూడా అధికారులు సమానంగా పనిచేయాలి అని పెద్దారెడ్డి అన్నారు. తనను, తన వర్గాన్ని అంతమొందించాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని తాను భావిస్తున్నానని, చివరి దశలో తనపై దాడి జరిగే అవకాశం ఉందనే అనుమానంతోనే ఈ విషయాలను మీడియా ద్వారా ప్రజల ముందుకు తీసుకొస్తున్నానని చెప్పారు. తనను హతమార్చి, భయపెట్టి రాజకీయాలు చేయవచ్చనే ఆలోచన సరికాదని అన్నారు. వ్యక్తిగత, రాజకీయ స్వార్థాల కోసం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. తనకు, తన కార్యకర్తలకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కి విజ్ఞప్తి చేశారు.

హుస్సేనాపురంలో ఘనంగా నారావారి షాదీఖానా ప్రారంభం

ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 4 (రిపబ్లిక్ న్యూస్)



కర్నూలు జిల్లాఓర్వకల్లు: హుస్సేనాపురం గ్రామంలో రూ. 1.50 కోట్లతో నిర్మించిన నారావారి షాదీఖానాను పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, టీటీడీ బోర్డు సభ్యుడు మల్లెల రాజశేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొని షాదీఖానాను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ.. మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఓర్వకల్లు, నన్నూరు గ్రామాల్లో షాదీఖానాల నిర్మాణానికి ఎస్టిమేట్లు పంపించాలని, నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే హుస్సేనాపురం గ్రామంలో మసీదు నిర్మాణం, పునర్నిర్మాణానికి కూడా ఎస్టిమేట్ పంపించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.

హుస్సేనాపురంలో నిర్మించిన షాదీఖానాను అన్ని వర్గాల ప్రజలు వివాహాలు, శుభకార్యాలకు వినియోగించుకునేలా అందుబాటులోకి తీసుకొచ్చామని ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి తెలిపారు. మైనార్టీలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.

పొలం కబ్జా చేసేందుకు కుట్ర

కోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ దౌర్జన్యం

సాగులో ఉన్న భూమిపై రామచంద్రారెడ్డి పెత్తనం

పొలం చదును చేస్తుండగా అనుచరులతో బెదిరింపులు

భూ హక్కుదారుడు నాగేష్ ఆవేదన

న్యాయం చేయాలని కలెక్టర్,ఎస్పీలకు విజ్ఞప్తి







బీకే సముద్రం క్రైమ్,అక్టోబర్ 04,(రిపబ్లిక్ న్యూస్):

గత 40 ఏళ్లుగా భూమి అనుభవంలో ఉన్నాం, అయితే ఆ భూమికి సంబంధించిన సర్వహక్కులు తమకు ఉన్నాయని నగేష్ పేర్కొన్నారు. చదును చేసిన ప్రతిసారి అడ్డుపడుతూ.. తాము ఆ భూమిని అమ్ముకోవడానికి ఇతరులకు చూపించిన ప్రతిసారి రామచంద్రారెడ్డి, అతని అనుచరులు అడ్డుపడుతున్నారని, అనుచరుల తో కలిసి వారు నోటికి వచ్చినట్లు దుర్భాషలాడున్నారు.



దౌర్జన్యం చేస్తూ బెదిరింపులకు సిద్ధపడ్డారన్నారు. ఆదివారం మధ్యాహ్నం పొలంలో నగేష్ జెసిబి తో ముళ్ళ చెట్లను తొలగించడంతో... అదే అదునుగా కొట్టాలపల్లికి చెందిన రామచంద్రారెడ్డి, అతను అనుచరులు 30 మంది కలిసి చదును చేయకుండా అడ్డుపడుతూ చంపుతామంటూ బెదిరిస్తున్నారని నగేష్ చెప్పారు. ఆ తరువాత ముళ్ళ చెట్లను తొలగిస్తున్న జెసిబి ని అడ్డుకొని పొలం నుంచి తిరిగి పంపించేశారు. సర్వహక్కులు కలిగిన భూ యజమాని పైనే పట్టపగలు ఇంత దౌర్జన్యం చేస్తూ చంపుతామని బెదిరిస్తున్నారన్నారు. రామచంద్ర రెడ్డి, అతని అనుచరులు కలూసీ 270,279 సర్వే నెంబర్ లలో భూమి చదును చేస్తున్న సమయంలో నగేష్ పై దాడి చేసేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. దీంతో ఈ సంఘటన శింగనమల నియోజకవర్గంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా నగేష్ మీడియాతో మాట్లాడారు.

రామచంద్రారెడ్డికి ఎలాంటి సంబంధం లేదు

అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోని బుక్కరాయసముద్రం గ్రామ నివాసి అయిన రామదాసు గోవిందం పల్లి పొలంలో 1983లో 2.20 ఎకరాల పొలాన్ని కొనుగోలు చేశారన్నారు. 2004 వరకు తమకు ఎలాంటి ఇబ్బందులు గాని తగరార్లు లేవన్నారు అయితే 1984లో కొట్టాలపల్లి కి చెందిన రామచంద్రారెడ్డి 270,279 సర్వే నెంబర్లలో 1.25 ఎకరాలు కొనుగోలు చేశారు. 20 సంవత్సరాలు దాటిన తర్వాత సంబంధం లేని వ్యక్తులతో ఆ భూమి సవరణ చేసుకున్నారని, 270,279 సర్వే నెంబర్లకు ఏవైతే చెక్కుబందులు ఉన్నాయో , తిరిగి అవే చెక్కు బందులను ఇక్కడ కనబరుచుకున్నారని, అయితే ఆ రికార్డులు సంబంధిత రెవెన్యూ రికార్డులలో కానీ ఆర్డీవో కోర్టులో కానీ సరైన రికార్డులను చూపించలేక ఆ వ్యక్తి కోర్టులో కేసు ఓడిపోవడం జరిగిందన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కోర్టులో విచారణ జరుగుతుండగా... సివిల్ కోర్టును ఆశ్రయించారని,2008 లో సివిల్ కోర్టుకు జాయిన్ కాగా రామచంద్రారెడ్డికి ఎలాంటి సంబంధం లేదని 2012లో జడ్జిమెంట్ వచ్చిందన్నారు.

హక్కున్న భూముల్లో మీరు ఉండండి: జిల్లా ఎస్పీ

తిరిగి తాము ఎవరికైనా భూమి అమ్మితే ప్రతిసారి అడ్డుపడుతున్నారని అందుకోసం తాము 2016లో కోటికి వెళితే 2026 జనవరిలో తమకే కోర్టు జడ్జిమెంట్ వచ్చిందన్నారు. తాము భూమిలో అనుభవంలో ఉన్నామని అయితే రామచంద్రారెడ్డి వాళ్ళు భూమిలో లేకపోయినా దౌర్జన్యం చేసి చంపుతామంటూ బెదిరిస్తున్నారని వాపోయారు. తాము భూమిని చదువును చేసేటప్పుడు కానీ లేదా ఎవరికైనా అమ్మ చూపేటప్పుడు గానీ ఇలా 39 మంది మనుషులను తమ వెంట తీసుకుని వచ్చారని,తమను చంపడానికైనా సిద్ధంగా ఉన్నామంటూ బెదిరిస్తున్నారన్నారు. ఇదే విషయమై తాము గత సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. మీకు హక్కున్న భూముల్లో మీరు ఉండండి అని జిల్లా ఎస్పీ చెప్పడం జరిగింది వాటితోనే తాము భూములకు వచ్చామంటూ పేర్కొన్నారు. ఈరోజు ఇలా దౌర్జన్యం చేస్తూ తమను చంపుతామంటూ బెదిరిస్తున్నారని బాధితుడు నగేష్ వాపోయారు. గత సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకు తాము ఫిర్యాదు చేశానన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కొత్తూరు సుబ్బరాయునిలో కోవెలకుంట్ల జడ్జి పూజలు.

ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.



పాణ్యం అక్టోబర్,03, (ప్రజా రిపబ్లిక్ న్యూస్),

ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసి యున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు కోవెలకుంట్ల పట్టణం జూనియర్ సివిల్ జడ్జి జి.మంజుల ఆదివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికార సిబ్బంది ప్రధాన అర్చకులు సురేష్ శర్మ, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అర్చనలు, అభిషేకములు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపము నందు వారికి శేష వస్త్రములతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి ప్రసాదము, స్వామివారి చిత్రపటమును అందజేసి ఆశీర్వదించారు. ఆమె వెంట హైదరాబాద్ హైకోర్టు లాయర్ శ్రీదేవి పాల్గొన్నారు.

అహోబిలం లో ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి





ఆళ్లగడ్డ అక్టోబర్ 4 రిపబ్లిక్ న్యూస్ ఆళ్లగడ్డ తాలూకా అహోబిలం గ్రామంలో శ్రీ అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అహోబిల గ్రామస్థులకు డోలి విరాళం చేసిన మాజీగ్రామ వైస్సార్సీపీ నాయకుడు నాసారి వెంకటేశ్వర్లు ఆహ్వానం మేరకు గంగమ్మ తల్లి పొంగలి కార్యక్రమానికి హాజరై గంగమ్మ కు ప్రత్యేక పూజలు చేసిన గంగుల బ్రిజేంద్రారెడ్డి. మాజీ ఎమ్మెల్యే వెంట ఆళ్లగడ్డ మాజీ మండలధక్షుడు గజ్జెల రాఘవేంద్ర రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవ రెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తా

విద్యా కమిటీ చైర్మన్ మందల నాగరాజు



గుత్తి అక్టోబర్ 4 (రిపబ్లిక్ న్యూస్)

గుత్తి ఆర్ఎస్‌లోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల విద్యా కమిటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన మందల నాగరాజును పలువురు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో పాఠశాల అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తల మారుతి ప్రసాద్, న్యాయవాది సోమశేఖర్, సుంకన్న, మందల వీరాంజనేయులు, వీర, గణపతి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతుల రాకపోకల దారిపై ఆక్రమణ ఆరోపణలు!

1976 నుంచి వినియోగంలో ఉన్న రహదారి - 600 ఎకరాల సాగుకు ఇదే ఆధారం







ఎమ్మిగనూరు , అక్టోబర్ 4 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):

మండలంలోని సుంకేశ్వరి గ్రామం నుంచి పల్లెపాడు, సొలహళ్లి, మాలపల్లి గ్రామాల పరిధిలోని వ్యవసాయ పొలాలకు వెళ్లే రహదారిపై వివాదం నెలకొంది. సర్వే నంబర్ 299లో ఉన్న ఈ రహదారిని సుమారు 200 మంది రైతులు 600 ఎకరాల వ్యవసాయ భూములకు రాకపోకల కోసం దశాబ్దాలుగా వినియోగిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

1976 నుంచి వినియోగం

సర్వే నంబర్ 299లోని రహదారి 1976 నుంచి రైతుల రాకపోకలకు వినియోగంలో ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం చాకలి నాగన్న, చాకలి విరుపాక్షి రహదారి ప్రాంతాన్ని ఆక్రమించి, రైతుల రాకపోకలకు ఆటంకం కలిగించేలా దారిని మూసివేసేందుకు ప్రయత్నిస్తున్నారని రైతులు ఆరోపించారు. ఈ రహదారినే వందలాది మంది రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు ఏళ్లుగా వినియోగిస్తున్నారని తెలిపారు.రైతులు నిత్యం పొలాలకు రాకపోకలు సాగించడంతో పాటు ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, పంట ఉత్పత్తులను ఇదే మార్గంలో తరలిస్తున్నారని చెప్పారు. రహదారి మూసివేస్తే సుమారు 600 ఎకరాల సాగుపై ప్రభావం పడటంతో పాటు వందలాది మంది రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

విద్యుత్ స్తంభాలపైనా వివాదం

రహదారి వెంట ఉన్న విద్యుత్ స్తంభాలు, వాటికి సంబంధించిన హక్కుల విషయంలోనూ వివాదం తలెత్తినట్లు రైతులు తెలిపారు. సంబంధం లేని కొందరు వ్యక్తులు విద్యుత్ స్తంభాలపై హక్కులు కల్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై లక్ష్మీకాంత్, నర్సిరెడ్డి, నరసప్ప, చంద్రశేఖర్, వీరనాగప్ప, అడిగప్ప, దబ్బాల కర్రెప్ప, దబ్బాల బసన్న, దబ్బాల నరసింహులు, మాదిగ జైరాజులు తదితర రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

రహదారి, విద్యుత్ స్తంభాలకు సంబంధించి వాస్తవ హక్కులు ఎవరికి ఉన్నాయో రెవెన్యూ రికార్డులు, అధికారిక పత్రాల ఆధారంగా స్పష్టత ఇవ్వాలని రైతులు కోరారు. సంబంధం లేని వ్యక్తుల పేర్లతో హక్కులు చూపించే ప్రయత్నాలు జరుగుతున్నాయా అనే అంశంపైనా సమగ్ర విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

రికార్డులు పరిశీలించాలని డిమాండ్

దశాబ్దాలుగా రైతులు వినియోగిస్తున్న రహదారిపై వివాదం తలెత్తిన నేపథ్యంలో రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. సర్వే నంబర్ 299కు సంబంధించిన రెవెన్యూ రికార్డులు, పాత మ్యాపులు, రహదారి వాస్తవ వినియోగ పరిస్థితులను పరిశీలించి నిజానిజాలు తేల్చాలని విజ్ఞప్తి చేశారు. రైతుల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

‘తెలంగాణ గిరిజన సర్పంచ్ ఫోరం‘ జగిత్యాల జిల్లా సదస్సు, నూతన కార్యవర్గం ఎన్నిక

గిరిజన సర్పంచ్ ల కోరం జిల్లా అధ్యక్షునిగా వేంపల్లి సర్పంచ్ గుగ్లావత్ రాజేందర్ ఎంపిక.





మల్లాపూర్ అక్టోబర్ 4 (రిపబ్లిక్ న్యూస్)

జగిత్యాల జిల్లా కేంద్రంలో గిరిజన సర్పంచ్ ఫోరం సదస్సు, మరియు నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ గిరిజన సర్పంచ్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతోష్ నాయక్ మాట్లాడుతూ...గిరిజన తండాలు, గూడెంల సమగ్ర ప్రగతి కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి ఐదు వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గిరిజన సర్పంచ్‌లకు పూర్తి అధికారాలు, పరిపాలనా స్వేచ్ఛను కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజన తండాలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించాలని, ప్రతి తండా గ్రామపంచాయితీలో డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేయడంతో పాటు, గిరిజనులకు సబ్సిడీ నిధులు విడుదల చేసి, తండాల్లో ఇందిరమ్మ ఇళ్లని ప్రత్యేకంగా కేటాయించాలన్నారు. గిరిజన పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి. గిరిజనులకు క్యాబినేట్ లో స్థానం కల్పించాలి. ఐటీడీఏ గిరిజన గ్రామాల్లో ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి. ప్రతి గిరిజన గ్రామాల్లో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. తండాల జనాభా ప్రాతిపదికన నేరుగా గ్రామ పంచాయతీలకే బడ్జెట్ నిధులు విడుదల చేయాలి. రాజ్యాంగబద్ధమైన హక్కుల ప్రకారం గిరిజన తండాలలో స్వయంపాలనను మరింత బలోపేతం చేయాలన్నారు. గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల (రోడ్లు, తాగునీరు, విద్యుత్) కల్పన కోసం కృషి చేయాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. నిధుల కొరతతో ఇబ్బంది పడుతున్న సర్పంచ్‌లకు అండగా నిలవడానికి ఒక ఉమ్మడి వేదికను బలోపేతం చేయాలని పేర్కొన్నారు. గిరిజన తండాలు , గూడాలలో రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి కనీస వసతులు లేక గిరిజనులు పడుతున్న ఇబ్బందులపై ఫోరం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ప్రస్తుతం నిధుల కొరత కారణంగా గ్రామాల్లో పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీటి సరఫరా వంటి కనీస పనులను కూడా కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు చేయలేకపోతున్నారని.. ఈ ఆర్థిక ఇబ్బందుల నుండి సర్పంచ్‌లను ఆదుకోవడానికి ఫోరం వ్యూహాలు రచిస్తోందన్నారు. సర్పంచ్‌ల అధికారాలను అటు అధికారులు కానీ, ఇటు స్థానిక రాజకీయ నాయకులు కానీ తొక్కేయాలని చూస్తే వారికి న్యాయపరమైన అండగా నిలవడానికి ఫోరం తరపున ఒక ‘లీగల్ సెల్’ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీలకు నేరుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులు (రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు) సకాలంలో విడుదలయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం మా లక్ష్యమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది గిరిజన సర్పంచ్‌లను ఒకే నెట్‌వర్క్ లోకి తీసుకువచ్చి, ఏ ఒక్క సర్పంచ్‌కు సమస్య వచ్చినా అందరూ కలిసికట్టుగా స్పందించే వ్యవస్థను నిర్మించడం జరుగుతుందన్నారు. తండాల అభివృద్ధి మనచేతుల్లోనే ఉంది. రాజ్యాంగపరమైన అధికారాలు, బడ్జెట్ సాధనకై మన పోరాటం జరుగుతుందని, సమస్యల పరిష్కారం కోసం మనమంతా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొనియాడారు.అనంతరం జిల్లా, మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది, ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లైలా పరమేష్. కుతాటి సంధ్య, జిల్లా సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

ఉల్చాలాలో విష్ణు సేన హవా..

సజావుగా ఎస్ఎంసీ ఎన్నికలు!

పాఠశాలల అభివృద్ధికి నూతన కమిటీలు.. విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి



కర్నూలు ప్రతినిధి, అక్టోబర్ 4, (రిపబ్లిక్ న్యూస్)

కర్నూలు జిల్లాఉల్చాలా గ్రామంలోని హైస్కూల్, బీసీ, ఉర్దూ, ఎస్సీ పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికలు సజావుగా, సామరస్యపూర్వకంగా జరిగాయి. అందరి సహకారంతో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామని ఎం. మద్దిలేటి తెలిపారు.ఎన్నికైన కమిటీ సభ్యులు పాఠశాలల అభివృద్ధిని పర్యవేక్షించడం, నిధుల వినియోగాన్ని పరిశీలించడం, మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యేలా చూడడం, పాఠశాలల అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయడం వంటి కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి విష్ణు సేన నాయకులు, ఉల్చాలా గ్రామ పెద్దలు బాబు రెడ్డి, రాజారెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, అనంతరెడ్డి, పెద్ద కృష్ణారెడ్డి, సోమేశ్ రెడ్డి, ఆర్. వెంకట్రాంరెడ్డి, వై. చక్రధర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బుర్ర వెంకటేష్, బీసన్న, చిన్న తిమ్మప్ప, నాగభూషణం, పెద్దమద్దిలేటి, ఈశ్వర్, చంటి వెంకటేష్, హనుమంతు, లక్ష్మన్న, చిన్న తిరుపాల్, బుడ్డ మల్లకల్, రాఘవేంద్ర, రాంపల్లి రామ్ గోపాల్, వెంకట రాముడు, శివ, నాగార్జున, అసదుల్లా, ఆర్టీసీ సుంకన్న, బి. చిన్నయ్య, జి. రామ్‌బాబు, ప్రభాకర్, బి. లక్ష్మణరావు, ఏ. గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

చారిత్రక కట్టడాలే స్ఫూర్తి

జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ -ఘనంగా హెరిటేజ్ వాక్ -చారిత్రక వారసత్వ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన

హెరిటేజ్ వాక్ లో కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్





అనంతపురం ప్రతినిధి, అక్టోబర్ 04,(రిపబ్లిక్ న్యూస్)

క్రీస్తుపూర్వం కట్టడాలు ప్రసిద్ధి చెందినవి. చారిత్రక కట్టడాలే స్ఫూర్తిని భావితరాల వారికి అందిద్దామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అనంతపురం ఘన చరిత్ర, సంస్కృతి, వారసత్వం, ప్రాచీన కట్టడాల పరిరక్షణ, ఘనతను కేవలము నేటి తరం పరిరక్షణ బాధ్యత మాత్రమే కాకుండా భావితరాలకు అందించటంలో భాగం అని కలెక్టర్ అన్నారు. ఆదివారం హెరిటేజ్ వాక్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పురావస్తుశాఖ ఆధ్వర్యంలో హెరిటేజ్ వాక్ ప్రారంభమైంది. నగరంలోని ఓల్డ్ టౌన్ లో ఉన్న విక్టోరియా మెమోరియల్ హాస్పిటల్ వద్ద ప్రారంభమై చెన్నకేశవ స్వామి దేవాలయం, విరూపాక్ష స్వామి దేవాలయం, బసవన్న కట్ట, ఐరన్ బ్రిడ్జ్ మీదుగా ఉత్సాహభరిత కొనసాగింది.

కట్టడాల స్ఫూర్తిని భావితరాలకి అందించేందుకు కృషి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ మన అనంతపురం జిల్లా ఎన్నో ప్రాచీన కట్టడాలకు ప్రసిద్ధి పొందినదని, క్రీస్తు శకం 15వ శతాబ్దం నుండి నేటి వరకు అనేక కట్టడాలు మన అనంతపురం జిల్లాలో ఉన్నాయని తెలియజేశారు. వీటిని పరిరక్షిస్తూనే, ఆ కట్టడాల యొక్క స్ఫూర్తిని, ఘనతను భావితరాల వారికి అందించేందుకు జిల్లా యంత్రాంగము కృషి చేస్తుందని తెలియజేశారు. మన రాష్ట్రంలోని మొట్టమొదటిసారిగా, మన అనంతపురం జిల్లా యొక్క ప్రాచీన కట్టడాలు, వాటి యొక్క ఘనతను ప్రజల్లో తీసుకెళ్లే విధంగా బ్లూ ప్లేక్ అనే కాన్సెప్ట్ ని తయారు చేయించడం జరిగిందని వివరించారు. ప్రతి వారసత్వ కట్టడాన్ని పరిరక్షేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు.

మన వారసత్వం యొక్క ఘనతను తెలుసుకోవాలి

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్ మాట్లాడుతూ హెరిటేజ్ వాక్ కార్యక్రమము ఇకమీదట మన జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, మన వారసత్వం యొక్క ఘనతను తెలుసుకోవాలని వారి ఇరువురు పిలుపునిచ్చారు. ప్రతి చారిత్రక కట్టడం వద్ద గైడర్ గా కళాశాల విద్యార్థినులు ఆయా కట్టడాల చారిత్రక నేపథ్యం, నిర్మాణ విశిష్టత, ప్రాధాన్యతలను ఎంతో చక్కగా వివరించారు. విద్యార్థినుల వివరణలు పాల్గొన్న వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు హెరిటేజ్ వాకర్స్ మాట్లాడుతూ, తాము ప్రతిరోజూ ఈ చారిత్రక కట్టడాల మీదుగా రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, వాటి వెనుక ఉన్న చరిత్ర, ప్రాధాన్యత గురించి ఇంతవరకు పూర్తిగా తెలుసుకోలేకపోయామని తెలిపారు. ఈ హెరిటేజ్ వాక్లో పాల్గొనడం ద్వారా అనంతపురము నగరంలోని చారిత్రక వారసత్వ సంపద గురించి సమగ్రంగా తెలుసుకునే అవకాశం లభించిందని, ఇకపై ఈ కట్టడాల పరిరక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, రాష్ట్ర పురావస్తు, ప్రదర్శనశాలల శాఖ సహాయ సంచాలకులు స్వామి నాయక్, హెరిటేజ్ వాకర్స్, ఆయుష్ మెడికల్ అధికారి లాల్యానాయక్, నగర ప్రముఖులు, స్వచ్ఛంద కార్యకర్తలు, గైడ్స్, పురావస్తు శాఖ, మున్సిపల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ, ఎంపీటీసీ ఎన్నికల దృష్ట్యా రేణిగుంట పరిధిలోని పోలింగ్ కేంద్రాల పరిశీలన...



రేణిగుంట అక్టోబర్ :4(రిపబ్లిక్ న్యూస్)

ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న పంచాయతీ మరియు ఎంపీటీసీ ఎన్నికలను పురస్కరించుకుని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈరోజు (04-10-2026) రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక, సాధారణ పోలింగ్ కేంద్రాలను పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

రేణిగుంట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కా. జయచంద్ర, సబ్ ఇన్‌స్పెక్టర్ . శ్రీనివాసులు,పోలీస్ సిబ్బందితో కలిసి ఎన్నికలు జరగనున్న వివిధ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ పరిశీలనలో భాగంగా అధికారులు ప్రధానంగా క్రింది అంశాలను పర్యవేక్షించారు:

పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ప్రమాణాలు మరియు కాంపౌండ్ వాల్స్ (రక్షణ గోడల) స్థితిగతులు.

కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా, సరైన లైటింగ్ మరియు తాగునీటి వసతులు.

ఓటర్లు, సిబ్బంది ప్రవేశం మరియు నిష్క్రమణ మార్గాలు.

ఎన్నికల నియమావళి అమలుకు, ప్రశాంత వాతావరణానికి ఆటంకం కలిగించే స్థానిక సమస్యలు ఏవైనా ఉన్నాయా అనే విషయాలు.ఎన్నికలు నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ముందస్తు భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, ఓటర్లు ఎటువంటి భయభ్రాంతులకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని సీఐ జయచంద్ర తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏవైనా మౌలిక సమస్యలు ఉంటే సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేసినా, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

వైసీపీ కి భారీ షాక్

భూమా విఖ్యత్ రెడ్డి ఆధ్వర్యంలో

40 కుటుంబాలువైసీపీ ని వీడి టీడీపీ లోకి చేరిక







ఆళ్లగడ్డ అక్టోబర్ 4 రిపబ్లిక్ న్యూస్

ఆళ్లగడ్డ తాలూకా సిరివెళ్ల టౌన్ లో వైసిపికి బిగ్ షాక్, ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ కి చెందిన 40 కుటుంబాలు టిడిపి కండువా కప్పుకోని పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది.సిరివెళ్ల టౌన్ కి చెందిన, పాతూరి లతీఫ్ ఫ్యామిలీ, మాజీ వార్డ్ మెంబర్ ముల్లా గౌడ షరీఫ్ ఫ్యామిలీ, రెడ్డి రౌఫ్ ఫ్యామిలీ తో పాటు 40 కుటుంబాలు వైసిపిని విడి టిడిపిలోకి రావడం జరిగింది..ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి, వైసిపి పార్టీని వీడి టిడిపిలోకి వచ్చామని తెలిపారు..టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి మాట్లాడుతూ, మాట ఇచ్చిన ప్రకారం కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కటి నెరవేరుస్తుందని ప్రజలందరూ అభివృద్ధిని చూసి వైసిపిని వీడి టిడిపిలోకి వస్తున్నారని తెలిపారు, అలాగే గత ఐదు సంవత్సరాలు వైసీపీ పాలనలో డీఎస్సీ గురించి ఎక్కడ కూడా ప్రస్తావనే లేదు, ఈరోజు మన ప్రభుత్వంలో డీఎస్సీ వళ్ళ ఎంతోమంది నిరుద్యోగులకు టీచర్ పోస్టులు వస్తే ఇదంతా ఫేక్ అని ధర్నాకు దిగడం ఎంతవరకు సమంజసం అని తెలిపిన ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి.రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి మున్సిపల్ స్థానిక ఎన్నికల్లో దగ్గరుండి మా కార్యకర్తలకు మేము అండగా ఉండి ముందుకు నడిపిస్తామని, కార్యకర్తలే మా బలమని కార్యకర్తలకు ఎల్లవేళలా మేము రుణపడి ఉంటామని తెలిపిన ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి.

స్కేటింగ్‌లో సత్తా చాటిన సోనాక్షి

ఇంటర్ డిస్ట్రిక్ట్‌లో సోనాక్షి పతకాల పంట -స్కేటింగ్ ట్రాక్‌పై చిన్నారి దూకుడు



తల్లిదండ్రులు వేణుగోపాల్, మౌనిక తో కలిసి మెడల్స్ ను చూపిస్తున్న సోనాక్షి

అనంతపురం స్పోర్ట్స్,అక్టోబర్ 04,(రిపబ్లిక్ న్యూస్)

స్కేటింగ్ క్రీడలో బుక్కరాయసముద్రానికి చెందిన ఆరేళ్ల చిన్నారి కుమ్మర సోనాక్షి సత్తా చాటుతోంది. అనంతపురం నగరంలోని రోటరీ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో ఒకటో తరగతి చదువుతున్న సోనాక్షి.. ఈ నెల 2, 4 తేదీల్లో అనంతపురం ఆలమూరు స్కేటింగ్ రింక్‌లో నిర్వహించిన 38వ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో రెండు రజత పతకాలు సాధించింది.

చిన్నారి క్రీడా ప్రయాణంలో మరో మైలురాయి

రింక్4, రింక్5 విభాగాల్లో ప్రత్యర్థులతో హోరాహోరీగా తలపడి రెండో స్థానంలో నిలిచి పతకాలను కైవసం చేసుకుంది.చిన్న వయసులోనే స్కేటింగ్‌పై ఆసక్తి పెంచుకున్న సోనాక్షి క్రమం తప్పకుండా సాధన చేస్తూ వివిధ పోటీల్లో పాల్గొంటోంది. ఇప్పటికే జిల్లా, ఇతర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి 20 పతకాలు తన ఖాతాలో వేసుకుంది. తాజాగా ఒకే ఛాంపియన్‌షిప్‌లో రెండు రజతాలు సాధించడం చిన్నారి క్రీడా ప్రయాణంలో మరో మైలురాయిగా నిలిచింది.స్కేటింగ్‌లో వేగం, సమయపాలన, సమన్వయంతో ముందుకు సాగుతున్న సోనాక్షి.. ప్రతి పోటీలోనూ తన ప్రతిభను మెరుగుపరుచుకుంటోంది.

జాతీయ స్థాయికి ఎదిగి పతకాలు సాధించాలనే లక్ష్యం

చిన్న వయసులోనే పోటీతత్వాన్ని అలవర్చుకుని వరుస విజయాలు సాధిస్తుండటంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కోచ్‌లు, క్రీడాభిమానులు అభినందిస్తున్నారు. భవిష్యత్తులో జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగి మరిన్ని పతకాలు సాధించాలనే లక్ష్యంతో చిన్నారి సాధన కొనసాగిస్తోంది.సోనాక్షి విజయంపై తల్లిదండ్రులు కుమ్మర



కోచ్ పూజారి నాగేంద్ర తో మెడల్స్ చూపిస్తున్న సోనాక్షి

వేణుగోపాల్, మౌనిక ఆనందం వ్యక్తం చేశారు.మాక్ రోలర్ స్కేటింగ్ అకాడమీ కోచ్ పూజారి నాగేంద్ర, అదనపు కోచ్‌లు హేమంత్, అఖిల్ చిన్నారిని అభినందించారు. ఇదే పట్టుదలతో సాధన కొనసాగిస్తే ఉన్నత స్థాయి పోటీల్లో మరింత రాణించే అవకాశం ఉందని వారు ఆకాంక్షించారు. సోనాక్షి వరుస విజయాలతో బుక్కరాయసముద్రం, అనంతపురం జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని క్రీడాభిమానులు కోరుతున్నారు.

సమస్యాత్మక ప్రాంతాలపై డ్రోన్ కెమెరాతో పహారా.

డిఎస్పి వై శ్రీనివాసరావు.



రైల్వే కోడూరు అక్టోబర్ 4 రిపబ్లిక్ న్యూస్.

రైల్వే కోడూరు నియోజకవర్గంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శాంతియుతంగా, పారదర్శకంగా, నిర్వహించేందుకు పోలీసులు క్షేత్రస్థాయిలో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలను జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ప్రారంభించామని రేణిగుంట డిఎస్పి వై శ్రీనివాసరావు తెలిపారు, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు తో కలిసి ఆదివారం రైల్వేకోడూరు రూరల్ సర్కిల్ పరిధిలో ని ఓబులవారిపల్లి పుల్లంపేట చిట్వేలి మండలాలలో సుడిగాలి పర్యటన చేశారు, సమస్యాత్మక గ్రామాలలో భద్రత ఏర్పాట్లను పోలీసు అధికారులు సమీక్షించారు ఎన్నికల సమయంలో ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా ముందస్తు వ్యూహంలో భాగంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డ్రోన్ కెమెరాల సహాయంతో పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలు వాటికి అనుసంధానమైన రహదారులు భౌగోళికంగా సున్నితమైన ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా జల్లెడ పట్టారు శాంతిభద్రతలకు విగాథం కలిగించే శక్తుల ఆట కట్టించేందుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించేందుకు డ్రోన్ కెమెరాల నిఘా కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు ఓటర్ల కు సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రహరీ గోడల పరిరక్షణ విద్యుత్తు వెలుగులు తాగునీరు మరుగుదొడ్ల నివారణతో పాటు దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసే ర్యాంపులు అత్యవసర ప్రవేశ ద్వారాలు నిష్క్రమణ మార్గాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు వాహనాల రాకపోకలకు వీలుగా ఉన్న రహదారుల పరిస్థితి నీ సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు, ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పక్కా నిఘా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు, ఈ తనిఖీల్లో పుల్లంపేట సబ్ ఇన్స్పెక్టర్ వి చిన్న రెడ్డప్ప, చిట్వేలు ఎస్సై ఎస్ వినోద్ కుమార్, మరియు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

గరుడ పురాణం మరియు పితృకార్యాల ప్రాధాన్యత..!!

-స్వకులం పీడయేప్రేతః పరచ్ఛిద్రేణ పీడయేత్,
జీవన్స దృశ్యతే స్నేహీ మృతో దుష్టత్వమాప్నుయాత్॥

రాయికల్ మండలం అక్టోబర్,04(రిపబ్లిక్ న్యూస్)

హిందువులు నమ్మే ముఖ్యమైన గరుడ పురాణం అనేది ప్రపంచానికి ముందు చూపు అని జగిత్యాలకి ఉన్న జగిత్యాల జిల్లా ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ ప్రొటెక్షన్ అధ్యక్షులు ఆడెపు రాజమౌళి చక్కగా వివరించారు

గరుడ పురాణంలోని శ్లోకం యొక్క సారాంశం చాలా శక్తివంతమైనది. పితృకార్యాలు చేయకపోతే ఏమవుతుంది అనే ప్రశ్నకు సమాధానం ఈ క్రింది విధంగా ఉంటుంది:


ప్రేత రూపం మరియు వాటి పీడన

గరుడ పురాణం ప్రకారం, ఒక వ్యక్తి మరణించిన తర్వాత కొన్ని రోజులు ప్రేత రూపంలో ఉంటాడు. ఈ ప్రేత రూపం నుండి విముక్తి పొందాలంటే, వారి వారసులు వారి కోసం పితృకార్యాలు (శ్రాద్ధ కర్మలు) నిర్వహించాలి. ఈ కర్మలు చేయకపోతే ఆ ప్రేతాత్మలు పై లోకాలకు వెళ్ళలేక భూమిపైనే తిరుగుతూ ఉంటాయి.

కులం/వంశంపై ప్రభావం: మీరు చెప్పినట్లు, తమకు మోక్షం కలిగించని లేదా పితృకార్యాలు చేయని వంశాన్ని ఆ ప్రేతాత్మలే నాశనం చేస్తాయి. ఇది ప్రత్యక్షంగా ఆ వంశీకులను బాధిస్తుంది.

అగర్భ శత్రువులుగా మారడం: జీవించి ఉన్నప్పుడు ప్రేమగా చూసుకున్న వారే, ప్రేత రూపం నుండి విముక్తి పొందకపోతే, శత్రువులుగా మారి తీవ్రంగా బాధపెడతారు. ఇది ఆ వంశంలో శాంతి, సంపద, ఆరోగ్యం, అభివృద్ధి లేకుండా చేస్తుంది.

కర్మల నిర్దేశం



మరణించిన వ్యక్తి ఆత్మకు శాంతి కలగడానికి గరుడ పురాణంలో కొన్ని కర్మలు సూచించబడ్డాయి. వాటిని శ్రద్ధగా పాటించడం చాలా ముఖ్యం.

మరణానంతర కర్మలు: దహన సంస్కారం తర్వాత, 11 రోజుల వరకు ప్రతిరోజూ నిర్వహించాల్సిన కర్మలు ఉంటాయి. ఇవి ఆత్మకు కొత్త దేహాన్ని ఏర్పరచడానికి సహాయపడతాయి.

మాసికాలు మరియు సంవత్సరీకాలు: మరణించిన తర్వాత ప్రతి నెల చేసే మాసికాలు, ఏడాదికి ఒకసారి చేసే సంవత్సరీకాలు ముఖ్యమైనవి.

మహాలయ పక్షం మరియు అమావాస్య: ఈ సమయాల్లో చేసే పితృకార్యాలు పితృదేవతలను సంతృప్తి పరుస్తాయి. ఈ సమయంలో చేసిన తర్పణాలు మరియు పిండ ప్రదానాలు వారికి శక్తినిస్తాయి.

అకాల మరణం మరియు ప్రాయశ్చిత్తాలు.....

ఆత్మహత్య, ప్రమాదాలు, లేదా అకాల మరణం పొందిన వారి ఆత్మలకు మరింత క్లిష్టమైన కర్మలు మరియు ప్రాయశ్చిత్తాలు అవసరం. ఇలాంటి సందర్భాలలో చేసే ప్రత్యేక కర్మల వల్ల మాత్రమే ఆ ఆత్మలు శాంతి పొందగలుగుతాయి.

ముఖ్య సందేశం.....

మీరు చెప్పినట్లు, ఈ విషయాలు కేవలం భయం కలిగించడానికి కాదు. మరణించిన మన పూర్వీకులకు మనం చేయాల్సిన బాధ్యతను, కృతజ్ఞతను గుర్తు చేయడానికి. పితృకార్యాలు అంటే మన సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగంగా, మన పూర్వీకులకు ఇచ్చే గౌరవం. ఆత్మకు శాంతి లభించినప్పుడే, ఆ కుటుంబానికి కూడా శాంతి, సౌభాగ్యం లభిస్తాయి.

పైన పేర్కొన్న శ్లోకాన్ని ఒక పలక మీద వ్రాసి పెట్టుకోవడం అనేది చాలా మంచి ఆలోచన. ఇది ప్రతిరోజూ మన కర్తవ్యాన్ని మనకు గుర్తు చేస్తుంది అని వివరించిన ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ ప్రొటెక్షన్ జగిత్యా జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

రాయికల్ లో మాజీమంత్రి జువ్వడి రత్నాకర్ రావు 99జయంతి వేడుకలు




రాయికల్ మండలం అక్టోబర్, 04(రిపబ్లిక్ న్యూస్)

మాజీ దేవదాయ శాఖ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు 99వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం గాంధీ విగ్రహం వద్ద అతని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా రాయికల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండపలుకుల రవీందర్రావు నివాళులర్పించారు

ఈ సందర్భంగా రాయికల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు కొండ పలుకుల రవీందర్రావు మాట్లాడుతూ రత్నాకర్ రావు ఎంతోమందికి రాజకీయ గురువు అని ఆయన ద్వారా ఎంతోమంది రాజకీయం అంటే ఏంటిదో అని తెలుసుకున్నారు అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం విచారం వ్యక్తం చేశారు ఆయన మంచితనం మా గుండెల్లో ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బావురపు నరసయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసం రాజేందర్, మాజీ కౌన్సిలర్ మేకల కాంతారావు, బొమ్మ కశేటి మురళీధర్ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

ఘనంగా స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు జయంతి వేడుకలు

మల్లాపూర్ అక్టోబర్ 4 (రిపబ్లిక్ న్యూస్)



మల్లాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లాల జలపతి రెడ్డి మాట్లాడుతూ...స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రమశిక్షణతో, అంకితభావంతో రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించిన నాయకుడని అన్నారు. గ్రామ సర్పంచిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ఎదిగిన నాయకుడిగా ఆయన సేవలను గుర్తు చేశారు.రత్నాకర్ రావుకు కాంగ్రెస్ పార్టీ పట్ల ఉన్న నిబద్ధత, ప్రజల పట్ల ఉన్న సేవాభావం, కార్యకర్తలపై ఉన్న నమ్మకం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే తపన ఆయనను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయని జలపతి అన్నారు.ఆయన రాజకీయ జీవితాన్ని నేటి కాంగ్రెస్ కార్యకర్తలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పదవుల కోసం కాకుండా పార్టీ కోసం, ప్రజల కోసం కష్టపడి పనిచేయాలని అన్నారు.స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి, క్రమశిక్షణను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ఉప సర్పంచులు, అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మాజీపేటలో తల్లి మందలించిందని యువకుడు సూసైడ్

రాయికల్ మండలం అక్టోబర్04(రిపబ్లిక్ న్యూస్)



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామానికి చెందిన దాకూరి భరత్ 21 సంవత్సరాలు ఆదివారం రోజున ఆత్మహత్యకు పాల్పడ్డాడు, ఏ ఎస్ ఐ సైపోద్దిన్ వివరాల ప్రకారం.. భరత్ కొంతకాలంగా ఎలాంటి పని చేయకుండా ఇంటి వద్ద ఉంటున్నాడు. దీంతో తల్లి లత 45 సంవత్సరాలు పని చేసుకోవాలని మందలించడంతో మనస్థాపానికి గురై జీవితంపై విరక్తి చెంది ఇంట్లో చీరతో ఉరి వేసుకొని మృతి చెందాడు, మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

ముఠాకక్షలకు దర్పణం.. 'పులిస్వారి'!

ప్రజా చైతన్యంతోనే ఫ్యాక్షన్‌కు అడ్డుకట్ట: మాజీ రాజ్యసభ సభ్యులుటీజీ వెంకటేష్



కర్నూలు ప్రతినిధి, అక్టోబర్ 4 (రిపబ్లిక్ న్యూస్) ప్రజాస్వామ్య విలువలపై ప్రజల్లో చైతన్యం పెరిగితేనే ఫ్యాక్షన్ వంటి హింసాత్మక ధోరణులకు అడ్డుకట్ట పడుతుందని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. ఆదివారం రాత్రి టీజీవీ కళాక్షేత్రంలో 'పులిస్వారి' నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రజల హక్కులను కాపాడటం నాయకుల బాధ్యత అన్నారు. సమాజంలో హింసకు బదులు ప్రజాస్వామ్య పద్ధతులు, సామాజిక బాధ్యత పెరగాలని సూచించారు.టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షులు కళారత్న పత్తి ఓబులయ్య మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం ఉమ్మడి కర్నూలు జిల్లా ముఠాకక్షలకు నిలయంగా ఉన్న సమయంలో అప్పటి కలెక్టర్ ఉమామల్లేశ్వరరావు, ఎస్పీ మదన్మోహన్ ప్రోత్సాహంతో డాక్టర్ విజయభాస్కర్ నాటకం రచించగా, తాను దర్శకత్వం వహించినట్లు తెలిపారు. రాయలసీమ వ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం కోసం 'పులిస్వారి' నాటకాన్ని ప్రదర్శించినట్లు చెప్పారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 150 ప్రదర్శనలు ఇచ్చి, నంది నాటక పోటీల్లో రెండు నందులు సాధించామని తెలిపారు. పదేళ్ల విరామం తర్వాత డాక్టర్ బ్రహ్మారెడ్డి ప్రోత్సాహంతో నాటకాన్ని తిరిగి ప్రదర్శిస్తున్నామన్నారు.డాక్టర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 8న హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో 'పులిస్వారి' నాటక ప్రదర్శన నిర్వహించనున్నట్లు, సినీ నటుడు ప్రకాష్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. నాటకంలో నటించిన ఎమ్మార్ రాధిక, మద్దిలేటి స్వామి యాదవ్, మహమ్మద్ మియా, సంఘం ఆంజనేయులు, పి.నవీన్ కుమార్ చౌదరి, వాల్మీకి రాముడు, చంద్రకంటి మద్దయ్య, భాస్కర్, చిన్న రాముడు, శ్రీనివాస్ రెడ్డి, శామ్యూల్, మనీష్ తదితరులను డాక్టర్ బ్రహ్మారెడ్డి, పలువురు తెలిపారు

రాయికల్ అంగడి బజార్ లో బస్సు షెల్టర్,మూత్రశాలలు నిర్మించాలని, ప్రజల అవసరాన్ని పట్టించుకోని పాలకవర్గం....

-ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజమౌళి ఆరోపణ

రాయికల్ మండలం అక్టోబర్,04 (రిపబ్లిక్ న్యూస్)



జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాలిటీగా ఏర్పడినప్పటికీ ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజమౌళి ఆరోపించారు

రాయికల్ లో బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ విషయంలో పాలకవర్గం ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యమేస్తుందని, అంగడి బజార్ లో బస్సు షెల్టర్ నిర్మాణానికి 30 లక్షల రూపాయలు మున్సిపల్ ఆధీనములు ఉన్నాయి కానీ చలన లేని పాలకవర్గం మరి వారికి ఏం లాభం బస్సు షెల్టర్ నిర్మించాలని రాజ మవులి కోరారు

పట్టణంలో స్మశాన వాటిక ఉంది కానీ రాత్రిపూట లైట్లు లేక చిమ్మ చీకట్లో శవాలను కాలపెట్టడం ప్రజలకు చాలా ఇబ్బంది అవుతుంది అయినా అధికారులు కానీ పాలకవర్గం కాని ఏలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు అని ఆయన తీవ్రంగా ఆరోపించారు

ఇప్పటికైనా అధికారులు రాత్రిపూట వెలుతురు వచ్చే విధంగా హైమాక్స్ లైట్లు బిగించాలని పాలకవర్గానికి అధికారులకు సూచించిన ఆడెపు రాజమౌళి

రాయికల్ చుట్టుపక్కల ఉన్న సుమారు 50 గ్రామాల ప్రజలు ప్రతిరోజూ వివిధ అవసరాల కోసం రాయికల్ పట్టణానికి వస్తుంటారు. అయితే పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో కనీసం మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు పట్టణంలో పాలకవర్గం ఉన్నాదా లేదా అని ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు నాయకులు అంటే పనిచేసే విధంగా ఉండాలి కానీ సమయాన్ని వృధాగా పోనివ్వడం వారి విలాసాలకే సమయాన్ని కేటాయిస్తున్నట్టు ఆయన ఆరోపించారు" ప్రజలకు అధికారులకు మధ్యవారతిగా ఉండేవారే ప్రజాప్రతినిధులు" అలాంటి ప్రజాప్రతినిధులు రాయికల్ పట్టణంలో మాత్రం లేరని చెప్పవచ్చు అనీ రాజమౌళి అన్నారు అధికారంలోకి వచ్చాము కానీ ప్రజల వాగ్దానాలు మరిచిపోయారాని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అలాగే మున్సిపల్ అధికారులపై ప్రజా ప్రతినిధులు పట్టు కోల్పోయినట్టు స్పష్టంగా ఏర్పడుతుందని అని అన్నారు

అలా అయితే అధికారులు పనిచేయలేక పోతారు ఇప్పటికైనా ప్రజాప్రతి నిధులు అధికారులపై పట్టు సాధించాలని పాలకవర్గానికి హితవు పలికారు

ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, వృద్ధులు అత్యవసర పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, షాపుల యజమానులను లేదా సమీపంలోని ఇళ్ల వారిని మరుగుదొడ్ల కోసం ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు

అదేవిధంగా గాంధీ చౌక్, శివాజీ చౌక్ వంటి ప్రధాన కూడళ్ల వద్ద కూడా ప్రజలకు అందుబాటులో పబ్లిక్ టాయిలెట్లు, మూత్రశాలలు లేకపోవడం బాధాకరమన్నారు. ఈ పరిస్థితుల కారణంగా ప్రజలు బహిరంగ ప్రదేశాలను ఉపయోగించాల్సి రావడం ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, మహిళల గౌరవానికి సంబంధించిన తీవ్రమైన సమస్య అని పేర్కొన్నారు.

రాయికల్ మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి బస్టాండ్, గాంధీ చౌక్, శివాజీ చౌక్ తదితర ప్రధాన ప్రాంతాల్లో మహిళలు, పురుషులకు వేర్వేరుగా ఆధునిక పబ్లిక్ మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలని ఆడెపు రాజమౌళి డిమాండ్ చేశారు. "మున్సిపాలిటీగా పేరు రావడం మాత్రమే అభివృద్ధి కాదు. ప్రజలకు కనీస వసతులు కల్పించినప్పుడే నిజమైన పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుంది" అని ఆయన అన్నారు ప్రజలకు ఏ అవసరం ఉన్న నన్ను నేరుగా సంప్రదించవచ్చని ఏలాంటి సమస్య ఉన్న తీర్చడానికి సిద్ధంగా ఉన్నాను సమస్యలతో నా వద్దకు రావాలని ఆడెపు రాజమౌళిజిల్లా అధ్యక్షులు, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్
జగిత్యాల జిల్లా టెలిపోన్ నెంబర్ 9550413224 పై సంప్రదించాలని ఆయనకు కోరారు

రాయికల్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా కొండపలుకుల రవీందర్రావు

-అల్లిపూర్, ఇటిక్యాల్, సింగల్ విండో అధ్యక్షుడిగా తంగేళ్ల రమేష్ మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్

రాయికల్ మండలం
అక్టోబర్,04(రిపబ్లిక్ న్యూస్)







జగిత్యాల జిల్లా రాయికల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ 4వ పాలకవర్గాన్ని ఆదివారం ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది చైర్మన్గా కొండపలుకుల రవీందర్రావు వైస్ చైర్మన్గా గుజ్జుల మోహన్ రెడ్డి మరో పదహారు మంది సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఈ కమిటీ పదవి కాలం రెండేళ్ల పాటు కొనసాగుతోంది ఇది ఈలా ఉండగా ఇటిక్యాల సింగల్ విండో అధ్యక్షుడు మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్ అల్లిపూర్ సింగిల్ విండో అధ్యక్షులు తంగేళ్ళ రమేష్ లను మరో 13 మంది సభ్యులతో తెలంగాణ ప్రభుత్వం నియమించింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మమ్ములను నియమించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఘాజింగి నందయ్య ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలకు రవీందర్రావు, తంగళ్ళ రమేష్,మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్ లకు రాయికల్ మండల పట్టణ మున్సిపల్ రాయికల్ సింగల్ విండో అధ్యక్షులు ఏస్గు మల్లారెడ్డి,మాజీ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజీ మహేందర్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసం రాజేందర్, అభినందనలు తెలిపారు

చిట్టాపూర్ లో మాజీ మంత్రివర్యులు జువ్వాడి రత్నాకర్ రావు జయంతి వేడుకలు

మల్లాపూర్ అక్టోబర్ 4 (రిపబ్లిక్ న్యూస్)



మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రివర్యులు జువాడి రత్నాకర్ రావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలోని సీనియర్ నాయకులు ఆయన చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గర్వించదగ్గ గొప్ప నాయకుడని ఇలాంటి నాయకుడు 'న బూతో న భవిష్యత్' అని కొనియాడారు. గ్రామ సర్పంచ్ గా ప్రస్థానం మొదలుపెట్టి ధర్మపురి దేవస్థానం చైర్మన్‌గా సమితి అధ్యక్షుడిగా బాధ్యతలు విస్తరింపజేసి 1983లో తొలిసారి అసెంబ్లీ పోటీలో జగిత్యాల శాసనసభ కు పోటీ చేసి ఓడిపోయారు. తొలి ప్రయత్నంలో విజయం సాధించకపోయిన రాజకీయాల్లో కొనసాగారు. 1989లో టికెట్ రాకపోయినా ప్రజల తీర్పుతో బుగ్గారం నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. మధ్యలో 1994 ఎన్నికల్లో ఓటమి ఎదురైన, తిరిగి రెండుసార్లు విజయం సాధించారు. వ్యవసాయం, శాసనసభ కమిటీలో సేవలు, ఒక సాధారణ సర్పంచ్ స్థాయి నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగారు. స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ బాధ్యతలు నిర్వహించారు. గ్రామ స్థాయిలో మొదలైన ప్రస్థానం రాష్ట్ర పాలన వరకు చేరింది. కోరుట్ల పట్టణానికి పశు వైద్యశాల ఏర్పాటు కోసం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వద్ద ఎన్నో ప్రయత్నాలు చేసి తీసుకువచ్చారు. ఆయన బ్రతికి ఉన్నన్నాళ్లు ప్రజలతో కార్యకర్తలతో అనుబంధం గొప్పగా ఉండేదని ప్రతి ఒక్కరూ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. 2020 మే 10న రత్నాకర్ రావు గారు తుది శ్వాస విడిచారు. ఈ కార్యక్రమంలో...ఉప సర్పంచ్ బాలసాని ప్రణయ్ గౌడ్, ఎలాల రాజేష్, కొత్తపల్లి రాజేందర్, కంది బుచ్చిరెడ్డి, గడ్డం లింగారెడ్డి, కొత్తపెల్లి పెద్ద రాజారెడ్డి, అచ్చ రఘుపతి, నార వేణి జనార్ధన్, బక్కూరి చింతామణయ్య, మైస రఘు, ఎంచురాల చిన్న రెడ్డి, ఎంచురాల రాజారెడ్డి, ఇట్టడి శంకర్, పబ్బతి రాజేష్, పాశం గంగాధర్, కాశిరాం, ఆరెళ్ళ నర్సయ్య, బక్కూరి రాజశేఖర్, బక్కూరి సత్యనారాయణ గుజ్జరి విక్రమ్, మట్ట సంజీవ్, గుజ్జరి కైలాసపతి, నారవేణి రమేష్, తొర్తి పోచయ్య, కారపు దేవయ్య మరియు బొల్లం సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరులో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ కార్యాలయం ప్రారంబించిన, కొమ్మారెడ్డి.




రైల్వేకోడూరు అక్టోబర్ 4 రిపబ్లిక్ న్యూస్.

రైల్వే కోడూరు పట్టణంలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ కార్యాలయం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మారెడ్డి బ్రహ్మానంద రెడ్డి ఆదివారంప్రారంబించారు,ఈ కార్యక్రమం రైల్వే కోడూరు పట్టణం ఓల్డ్ బస్టాండ్ లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న

రిపబ్లికల్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మారెడ్డి బ్రహ్మానంద రెడ్డికి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు,టపాసులు కాల్చి పూలు చల్లి డప్పు వాయిద్యా లతో ఘనంగా స్వాగతం పలికారు,అనంతరం ఆర్ పి ఐ, పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు అనంతరం బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు, ఈ సందర్భంగా రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా సమానత్వం కోసం ఎల్లవేళలా పనిచేస్తుందని త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలో అన్ని చోట్ల పోటీ చేస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు కుమార్ రెడ్డి ప్రమాద రెడ్డి అన్నారు,రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా కులమతాలకతీతంగా పేదవారి పక్షాన పోరాడుతుందని అంబేద్కర్ భావజాలమైనటువంటి సమానత్వం కోసం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు, ఆర్.పి.ఐ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు చౌడవరం సుబ్బ నరసయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు కొమ్మారెడ్డి బ్రహ్మానంద రెడ్డికి సర్వదా కృతజ్ఞతలు తెలియజేస్తూ సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు,రాబోయే స్థానిక ఎన్నికలలో అన్ని చోట్ల పోటీ చేసి గెలుపొందేందుకు అందరిని సన్నద్ధం చేస్తామని అందుకు ప్రతి ఒక్కరిని చైతన్యవంతం చేస్తామని అన్నారు, కార్యక్రమంలో ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మారెడ్డి బ్రహ్మానంద రెడ్డితో పాటు , తిరుపతి జిల్లా అధ్యక్షుడు చౌడవరం సుబ్బ నరసయ్య, ఆర్ పి ఐ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కొప్పాల ప్రమీల, నెల్లూరు జిల్లా అధ్యక్షురాలు షావుకారు సరస్వతి, రవికుమార్ ఓబనపల్లె సుధాకర్, అన్నిక రమణ, మందపాటి శంకరయ్య, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.







రచితా రామ్ బుగ్గలు గిల్లిన అభిమాని

కన్నడ స్టార్ హీరోయిన్, 'డింపుల్ క్వీన్'గా పేరుగాంచిన రచితా రామ్‌కు తన పుట్టినరోజు వేడుకల్లో ఒక అభిమాని నుంచి ఊహించని, ఆసక్తికరమైన అనుభవం ఎదురైంది. సెల్ఫీ తీసుకున్న ఆనందంలో ఓ యువకుడు ఆమె బుగ్గలు గిల్లగా, రచిత ఏమాత్రం కోపగించుకోకుండా చిరునవ్వుతో స్పందించి తన అభిమానుల మనసు గెలుచుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే, ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా రచితా రామ్ తన పుట్టినరోజును అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. అక్టోబర్ 3న అర్ధరాత్రి నుంచే బెంగళూరులోని ఆర్ఆర్ నగర్‌లో ఉన్న ఆమె నివాసం వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు చేరుకున్నారు. ఆమె నటించిన పాత్రల భారీ కటౌట్లతో ఆ ప్రాంతమంతా పండగ వాతావరణం నెలకొంది. అభిమానుల ప్రేమకు స్పందించిన రచిత, వారితో కలిసి ఫొటోలు దిగుతూ సందడి చేశారు. ఈ క్రమంలోనే ఓ యువకుడు సెల్ఫీ తీసుకున్న తర్వాత ఆప్యాయంగా ఆమె రెండు బుగ్గలను గిల్లాడు. ఈ అనూహ్య పరిణామానికి రచిత ఒక్క క్షణం ఆశ్చర్యపోయినా, వెంటనే తేరుకుని నవ్వేశారు. అభిమాని అత్యుత్సాహాన్ని ఆమె సానుకూలంగా తీసుకోవడం అందరినీ ఆకట్టుకుంది.

'రాకా'లో ఐశ్వర్య లక్ష్మి


లేనట్లే..?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రాకా'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అల్లు అర్జున్ కెరీర్‌లోనే అత్యంత భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా తెరకెక్కిస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది. దీంతో సినిమా కథ, నటీనటులు, సాంకేతిక నిపుణులకు సంబంధించిన ప్రతి అప్‌డేట్‌పై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా ఈ సినిమాలో అల్లు అర్జున్ సరసన పలువురు ప్రముఖ కథానాయికలు కనిపించనున్నారనే వార్తలు కొంతకాలంగా వినిపిస్తున్నాయి. దీపికా పదుకొణె, రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్ వంటి పేర్లు ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌తో ముడిపడి ప్రచారంలో ఉన్నాయి. ఈ క్రమంలో మరో హీరోయిన్ పేరు కూడా తెరపైకి వచ్చింది. మలయాళంతో పాటు తెలుగు, తమిళ సినిమాల్లోనూ గుర్తింపు తెచ్చుకున్న ఐశ్వర్య లక్ష్మి 'రాకా'లో నటించబోతున్నారంటూ ఇటీవల సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఈ వార్త అభిమానుల్లోనూ ఆసక్తిని పెంచింది.అయితే తాజాగా ఈ ప్రచారంపై ఐశ్వర్య లక్ష్మి స్వయంగా స్పందించింది. తాను 'రాకా' సినిమాలో భాగం కాదని ఆమె స్పష్టం చేసింది. అంతేకాదు, తనను ఎవరైనా ఈ సినిమాలో చేర్చాలని సరదాగా స్పందించడం ఆసక్తికరంగా మారింది. దీంతో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఐశ్వర్య లక్ష్మి 'రాకా' తారాగణంలో లేరని భావించవచ్చు. అయితే సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండటంతో భవిష్యత్తులో తారాగణానికి సంబంధించి మరిన్ని అధికారిక ప్రకటనలు వచ్చే అవకాశం ఉంది. అల్లు అర్జున్, అట్లీ కలయికలో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. అట్లీ గతంలో భారీ కమర్షియల్ అంశాలతో సినిమాలను తెరకెక్కించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు అల్లు అర్జున్‌తో కలిసి చేస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను మరింత భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు సమాచారం. సినిమాలో పలువురు ప్రముఖ నటీనటులు భాగం కానున్నారనే ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా కథకు అనుగుణంగా ఒకటి కంటే ఎక్కువ కీలక మహిళా పాత్రలు ఉండనున్నాయని, వాటి కోసం స్టార్ హీరోయిన్లను తీసుకుంటున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే పూర్తి తారాగణంపై చిత్రబృందం అధికారికంగా ప్రకటించే వరకు ప్రచారంలో ఉన్న పేర్లను నిర్ధారించలేం.'రాకా' సినిమాకు సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌ను సన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. కథ, నటీనటులు, సాంకేతిక విభాగం ఇలా ప్రతి విషయంలోనూ భారీగా ప్లాన్ చేస్తున్న ఈ సినిమా అల్లు అర్జున్ అభిమానుల్లోనే కాకుండా ఇతర భాషల ప్రేక్షకుల్లోనూ ఆసక్తిని పెంచుతోంది.



'ఎవ్వరినీ వదిలిపెట్టను'

- 'చుట్టమల్లే' మార్ఫింగ్ వీడియోపై ఎన్టీఆర్ ఫైర్



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను దుర్వినియోగం చేస్తూ క్రియేట్ చేసిన 'చుట్టమల్లే ' సాంగ్ మార్ఫింగ్ వీడియోపై స్టార్ నటుడు జూనియర్ ఎన్టీఆర్ స్పందించారు. ఏఐని ఉపయోగించి ఇలాంటి పనులు చేయడాన్ని నీచమైన చర్యగా అభివర్ణించారు. ఇది అసహ్యకరమైన, రోత పుట్టించే సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. దీని వెనుక ఉన్న వాళ్లను ఎవరినీ వదిలిపెట్టబోనని హెచ్చరించారు. ఈ మేరకు ఎక్స్? వేదికగా ఓ పోస్టు పెట్టారు. 'స్త్రీలను తల్లులుగా, దేవతలుగా పూజించే గడ్డ ఇది. ఈ 'మాతృదేవో భవ' అనేది ఒక మాట మాత్రమే కాదు. ఇది మన సంస్కృతిలో భాగం. అలాంటి ఈ గడ్డపై పుట్టిన కొందరు వ్యక్తులు, ఒక స్త్రీని అత్యంత నీచమైన రీతిలో అవమానించడానికి ఏఐని ఉపయోగించేలా దిగజారిపోయారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్?ను ఇంతటి నీచమైన దాన్ని సృష్టించేందుకు ఉపయోగించడం మాటల్లో చెప్పలేనంత సిగ్గుచేటు. చుట్టమల్లె వీడియోను మార్ఫింగ్ చేసిన ఘటన వెనుక ఉన్న వాళ్లను ఎవ్వరినీ నేను వదిలిపెట్టను. దీన్ని సృష్టించిన వారిపై, సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్న వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటాను. దయచేసి ఇలాంటి కంటెంట్‌ను చూడవద్దు, ఇతరులకు షేర్ చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు ఒకరికి జరిగింది. రేపు మీ తల్లి, సోదరి, భార్య లేదా కుమార్తె కావచ్చు. ఇది ఒక తీవ్రమైన సమస్య. ఏఐ దుర్వినియోగం చేయకుండా కఠినమైన నిబంధనలను తీసుకురావాలని నేను రాష్ట్ర, భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాను' అని ఎన్టీఆర్ ఎక్స్?లో పోస్టు చేశారు. అయితే చుట్టమల్లే పాటను ఎవరో ఏఐ ఉపయోగించి మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీనిపైనే ఎన్టీఆర్ ఫైర్ అయ్యారు. ? కాగా, 2024లో వచ్చిన దేవర సినిమాలోని చుట్టమల్లే పాట సూపర్ హిట్టయ్యింది. ఇందులో ఎన్టీఆర్– జాన్వీ కపూర్ డాన్స్ ఆకట్టుకుంది. రామజోగయ్య శాస్త్రి ఈ పాటకు లిరిక్స్ అందించగా, శిల్పా రావు ఆలపించారు. అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందించారు. ఈ పాటకు యూట్యూబ్‌లో 100o మిలియన్ వ్యూస్ వచ్చాయి. కాగా, హీరోయిన్లు డీప్‌ఫేక్ బారిన పడడం ఇదేం తొలిసారి కాదు. గతంలోనూ పలు ఇండస్ట్రీలకు చెందిన హీరోయిన్లకు ఇలాంచి ఛేదు అనుభవం ఎదురైంది. మార్ఫింగ్ వీడియోలతో సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఎదుర్కొన్నారు. ఇటీవల 'అర్జున్ రెడ్డి' ఫేమ్ హీరోయిన్ శాలిని పాండే కూడా ఏఐ డీప్‌ఫేక్ బారిన పడ్డారు. ఆమెపై అభ్యంతరకరంగా వీడియోలు రూపొందించి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఈ వీడియోలపై శాలిని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు వీడియోలను ఎవరు షేర్ చేయొద్దని, డౌన్‌లోడ్ చేయొద్దని కోరారు. అంతకుముందు మృణాల్ ఠాకూర్, కీర్తి సురేశ్, రష్మిక మంధన్నా, కత్రినా కైఫ్‌కు కూడా ఇలాంటి ఛేదు అనుభవం ఎదురైంది. ఇలాంటి వాటిపై పలువురు ఇప్పటికే చట్టపరమైన

నేను చాలా అదృష్టవంతుడిని..

టాలీవుడ్ లవ్ బర్డ్స్ రష్మిక మందన్న, విజయ్ దేవరకొండలు తమ సుదీర్ఘ ప్రేమాయణానికి తెరదించి ఈ ఏడాది ఫిబ్రవరిలో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. ఉదయ్‌పూర్‌లో తెలుగు, కొడవ సాంప్రదాయాల ప్రకారం వీరి వివాహం ఘనంగా జరిగింది. పెళ్లి తర్వాత తొలిసారిగా ఈ జంట కలిసి నటిస్తోంది. అదే రణబాలి.. రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబర్ 16న వరల్డ్ వైడ్‌గా విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషనల్ కార్యక్రమాల్లో భాగంగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రష్మిక– విజయ్ దేవరకొండలు పాల్గొన్నారు. రణబాలి సినిమా కోసం ఎంతో కష్టపడి పనిచేశాం.. అప్పట్లో వరి అన్నం దొరకడమే కష్టంగా ఉండేది. ఆ ఫీల్ తీసుకురావడానికి కొన్ని షాట్స్ కోసం మంచినీరు మాత్రమే తీసుకుని మూడు రోజుల పాటు ఉన్నాం. ఇందుకోసం రోజుకు 6 లీటర్లు మంచినీరు తీసుకునే విధానం నుంచి షూటింగ్ చివరి నాటికి కేవలం ఐస్ క్యూబ్స్‌తో దాహం తీర్చుకున్నా. చివరికి తట్టుకోలేక నా స్టాఫ్‌ని కొబ్బరి నీరు తీసుకురమ్మని చెప్పేవాడిని అని విజయ్ దేవరకొండ ఈ సినిమా షూటింగ్ అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఇక మీ పెళ్లి జరిగిన తర్వాత ప్రతి నెలా వన్ మంత్ యానివర్సరీ సెలబ్రేట్ చేసుకుంటారా అని యాంకర్




అడగ్గా.. దీనికి రష్మిక స్పందిస్తూ విజయ్ అలాంటివి సెలబ్రేట్ చేసుకోరు. కానీ కొంతమంది మాత్రం ఇలాంటి ఇష్టపడతారు. ప్రతి పుట్టినరోజూ ముఖ్యమైనదే, మనం రోజు రోజుకు పెద్దవారిగా అయిపోతున్నాం. ఈ భూమ్మీద ఎంతకాలం ఉంటామో తెలియదు, అందువల్ల సెలబ్రేషన్స్ అనేది ముఖ్యం. చిన్నదైనా పెద్దదైనా సెలబ్రేట్ చేసుకోవాలి.. కనీసం కేక్ అయినా కట్ చేసుకోవాలి అని రష్మిక అభిప్రాయపడ్డారు. దీనికి విజయ్ స్పందిస్తూ.. రష్మిక నా జీవితంలోకి సంబరాలను తీసుకొచ్చింది. ఇప్పుడిప్పుడే హాలిడేస్ ఎంజాయ్ చేస్తున్నాం.. కానీ నా దృష్టిలో ప్రతిరోజూ లేచిన దగ్గరి నుంచి యుద్ధం చేయాల్సిందే అన్నారు. పలు భాషలలో మాట్లాడటం, పనిచేయడం గురించి రష్మికను యాంకర్ ప్రశ్నించగా.. చిన్నప్పుడు నేను తమిళ సినిమాలు చూస్తూ పెరిగాను. అందువల్ల తమిళ్ మాట్లాడం కొంచెం తెలుసు.. మేనేజ్ చేయగలను. కానీ తెలుగు పూర్తిగా కొత్త భాష, కొత్త ఇండస్ట్రీ, పెద్ద పెద్ద డైలాగ్స్ ఇస్తున్నారు. నా అసిస్టెంట్ తెలుగోడు.. ఆయనకి ఏమైనా చెప్పాలంటే నేను ఖచ్చితంగా తెలుగు నేర్చుకోవాలి. ఇండస్ట్రీలో అందరితో తెలుగులో మాట్లాడాలి. కొన్ని పదాలు, వాటి మీనింగ్ నేర్చుకుందామని ట్రై చేశా. ఒకరు తెలుగులో మాట్లాడుతున్నారంటే వాళ్లకి రిప్లయ్ అదే భాషలో ఇవ్వాలని రష్మిక పేర్కొన్నారు. తనకి తమిళ్, కన్నడ, కొడవ, తుళు, తెలుగు, హిందీ మాట్లాడుతుందని విజయ్ ప్రశంసించారు.

'ది ప్యారడైజ్' వసూళ్లే సాక్ష్యం..

- నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ

సినిమా రివ్యూలకు, బాక్సాఫీస్ కలెక్షన్లకు ప్రత్యక్ష సంబంధం ఉండదని సీనియర్ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ స్పష్టం చేశారు. ఇటీవల విడుదలైన నాని పీరియడ్ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' విజయాన్నే ఇందుకు నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రానికి మిశ్రమ, నెగెటివ్ రివ్యూలు వచ్చినా వసూళ్లు నిలకడగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన తమ్మారెడ్డి, "ది ప్యారడైజ్ సినిమా ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రూ.150 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఒక్క భారత మార్కెట్లోనే రూ.120 కోట్ల వరకు రాబట్టింది. సినిమాను అధిక ధరలకు కొనుగోలు చేసిన బయ్యర్లు ప్రస్తుతం నష్టాల నుంచి బయటపడుతున్నారు. నైజాం ఏరియా డిస్ట్రిబ్యూటర్లు లాభాల్లోకి అడుగుపెట్టారు" అని వివరించారు. "రివ్యూలకు,



వసూళ్లకు సంబంధం లేదని నేను మొదటి నుంచి చెబుతున్నాను. ఒకవేళ నెగెటివ్ రివ్యూల ప్రభావం నిజంగా ఉంటే, సినిమా వసూళ్లు వెంటనే పడిపోవాలి. కానీ ఈ చిత్రం రూ.100 కోట్ల మార్కును దాటి ఇప్పటికీ నిలబడింది" అని తమ్మారెడ్డి వ్యాఖ్యానించారు. సినిమాపై ఉద్దేశపూర్వకంగా నెగెటివ్ ప్రచారాలు జరిగాయని తాను భావించడం లేదని, కానీ డబ్బులిచ్చి ఒక సినిమాను దెబ్బతీయడం మాత్రం మహా పాపమని ఆయన అన్నారు. ప్రేక్షకుల ఆదరణ ఉన్నప్పుడు విమర్శలు, ఫైరసీ వంటివి సినిమా విజయాన్ని ఆపలేవని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ఆర్డిఎస్ఎస్ పనుల్లో వసూళ్ల దందా?


మిట్టా సోమాపురంలో ప్రైవేట్ వ్యక్తిపై గ్రామస్తుల ఆరోపణలు

స్తంభం మార్చేందుకు రూ.10 వేలు

.. తీగల మార్పునకు రూ.5 వేలు?

ట్రాన్స్‌ఫార్మర్‌కు రూ.50 వేలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు

అధికారుల పర్యవేక్షణపై ప్రజల్లో అనుమానాలు



ఎమ్మిగనూరు , అక్టోబర్ 4 (ప్రజారిపబ్లిక్ న్యూస్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్డిఎస్ఎస్) పనులు క్షేత్రస్థాయిలో వివాదాస్పదంగా మారుతున్నాయి. ఇళ్లపై ప్రమాదకరంగా వెళ్తున్న విద్యుత్ తీగలను తొలగించడం, పాత స్తంభాలను మార్చడం వంటి పనులకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు కేటాయిస్తుండగా.. మిట్టా సోమాపురం గ్రామంలో మాత్రం ఈ పనుల పేరుతో ప్రైవేట్ వ్యక్తులు వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి.గ్రామంలో విద్యుత్ శాఖతో అధికారిక సంబంధం లేని 'చంద్ర' అనే వ్యక్తి విద్యుత్ పనులు చేస్తూ ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నాడని కొందరు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ స్తంభాలను పక్కకు మార్చేందుకు ఒక్కొక్కరి నుంచి రూ. 10 వేలు, విద్యుత్ తీగలు మార్చేందుకు రూ.5 వేలు చొప్పున వసూలు చేసినట్లు వారు చెబుతున్నారు. అయితే తమ పేర్లు బయటకు వస్తే విద్యుత్ సమస్యలు సృష్టిస్తారనే భయంతో బహిరంగంగా మాట్లాడేందుకు గ్రామస్తులు వెనుకడుగు వేస్తున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లకు రూ.50 వేలు?

గ్రామానికి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలోని తుంగభద్ర నది వద్ద వ్యవసాయ మోటార్ల ఏర్పాటుకు సంబంధించి ట్రాన్స్‌ఫార్మర్ కోసం ఒక్కొక్కరి నుంచి రూ.50 వేలు చొప్పున వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై విద్యుత్ శాఖ అధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

విద్యుత్ స్తంభాలు ఎక్కుతూ, లైన్లు మారుస్తూ ప్రైవేట్ వ్యక్తి బహిరంగంగా పనులు చేస్తున్నప్పటికీ స్థానిక లైన్‌మెన్, ఏఈలకు విషయం తెలియదా? అన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. సెక్షన్ పరిధిలోని విద్యుత్ పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి ఉండగా.. అనధికార వ్యక్తులు విద్యుత్ వైర్లను తాకుతూ పనులు చేయడంపై శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

'నేను డబ్బులు వసూలు చేయలేదు'

ఈ ఆరోపణలపై మిట్టా సోమాపురం లైన్‌మెన్ బద్రిని వివరణ కోరగా.. ఆర్డిఎస్ఎస్ పనులను కాంట్రాక్టర్‌తో కలిసి గ్రామంలో చేపట్టామని, ఆ సమయంలో ప్రజల నుంచి ఎలాంటి డబ్బులు వసూలు చేయలేదని తెలిపారు. అయితే ఓ వ్యక్తి గ్రామంలో ప్రైవేటుగా విద్యుత్ పనులు చేసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఆ వ్యక్తి ఎవరెవరినుంచి డబ్బులు తీసుకున్నాడనే విషయం తమకు తెలియదని చెప్పారు.

ఆ ర్డిఎస్ఎస్ పనులు ప్రభుత్వ నిధులతో జరుగుతున్న నేపథ్యంలో అనధికార వ్యక్తులు విద్యుత్ పనులు చేపట్టి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి నిజానిజాలను తేల్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



బండి ఆత్మకూరు, అక్టోబర్ 4,(రిపబ్లిక్ న్యూస్):- గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు క్రమం తప్పకుండా పోషక ఆహారం తీసుకోని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఏఎన్ఎం సుజాత, ఎం ఎల్ హెచ్ పి యాసుఫున్నీసా తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆదేశాల మేరకు జాతీయ పోషణ మసోత్సవాలు పురస్కరించుకొని మండలంలోని కాక నూరు గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తలు వెంకటరమణమ్మ , సరిత కుమారి లు 9వ పోషణ మాసోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వైద్య సిబ్బందితో కలిసి వివిధ రకాల కూరగాయలు, పండ్లతో కూడిన కలర్ ప్లేట్ ను ప్రదర్శించారు. అనంతరం పోషక ఆహారంపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలను వారు వివరించారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణీల్లో పోషకాహార లోపం తలెత్తకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషక ఆహారాన్ని అందిస్తుందన్నారు. ఈ ఆహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యవంతంగా తయారు కావాలని వారు సూచించారు. అలాగే ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు అప్పుడే పుట్టిన పసిపిల్లలకు తల్లిపాలు తాగించాలన్నారు. అమ్మ పాలు అమృతం లాంటివని వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్





నంద్యాల క్రైం, అక్టోబర్ 4, (రిపబ్లిక్ న్యూస్): స్థానిక మూడవ పట్టణ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాలలో ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఆదివారం మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీలలో రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాలతో పాటు ప్రయాణికుల రాకపోకలు జరిగే ప్రదేశాలు, సున్నితమైన, అనుమానాస్పద ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రైల్వే స్టేషన్ పరిసరాల్లో ఉన్న వాహనాలను కూడా పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను పూర్తిగా తనిఖీ చేసి, వారి గుర్తింపు, కదలికలపై ఆరా తీశారు. అవసరమైన చోట విచారణలు నిర్వహించారు. రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల భద్రతకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా అభ్యంతరకర, చట్టవిరుద్ధ వస్తువులు గుర్తించబడలేదు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి ముందస్తు తనిఖీలు, భద్రతా చర్యలను నిరంతరం కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు. ప్రజలు కూడా అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా కార్యకలాపాలు కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

రైతాంగ సమస్యల సాధనకై చలో విజయవాడ

విజయవంతం చేయాలని కరపత్రాల పంపిణీ



బండి ఆత్మకూరు, అక్టోబర్ 4 ,(రిపబ్లిక్ న్యూస్):- రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం ఈనెల 6న చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు
రాష్ట్ర కార్యదర్శి కిసాన్ మహేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదివారం బండి ఆత్మకూరు గ్రామంలో రైతులకు కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం
కిసాన్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగం తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటుందన్నారు. అయితే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్న, పాలకులు మారుతున్న రైతులకు చేసేది గుండు సున్నా మాత్రమే అని ఆవేదన వ్యక్తం చేశారు.
గత సంవత్సరం ఖరీఫ్, రబీలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన యంఎస్పి రాష్ట్ర రైతులకు అందలేదన్నారు. రాష్ట్రంలో ఎన్నో నీటి ప్రాజెక్టులు చిన్నపాటి మరమ్మతులకు కూడా నోచుకోవడం లేదని కిసాన్ మహేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మన జిల్లాలో జోలదరాశి రిజర్వాయర్, శంకుస్థాపనతో సరి పెట్టేసారని ఎద్దేవ చేశారు. గండి పడిన అలగనూరు రిజర్వాయర్ ను మరమ్మత్తులు చేయకుండా అలాగే వదిలేశారన్నారు. దీనివల్ల వాటికి అనుబంధ కాలువైనటువంటి వెలగమాను కాలువ జిందాల్ కర్మాగారం కబ్జాలో ఉండిపోయిందన్నారు. అలగనూరు రిజర్వాయర్లో నీటి నిలువలు లేకపోవడం వల్ల ఆ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి ప్రస్తుత ఎల్ నీనో ప్రభావంతో గ్రామాల్లో ప్రజలు త్రాగునీరు కూడా ఇబ్బంది పడే పరిస్థితి నెలకొని ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ యార్డులు రైతులకు ఉపయోగపడకుండా వ్యాపారస్తులకు మాత్రమే ఉపయోగపడుతున్నాయన్నారు. నంద్యాల జిల్లాలో మార్కెట్ యార్డులు అధికార పార్టీ కార్యాలయం కు కేటాయించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే కేసీ కెనాల్, కుందూ నది పూర్తిగా కాలుష్యంతో నిండిపోయిందనీ తెలిపారు. ఈనేపథ్యంలో రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ భారతీయ కిసాన్ సంఘ్ 6 అక్టోబర్ 2026 న నిర్వహించ తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా పాల్గొని మన యొక్క హక్కులు సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా మహిళలు, బాలికలు, ప్రజలకు అవగాహన





నంద్యాల క్రైం, అక్టోబర్ 4, (రిపబ్లిక్ న్యూస్):
ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు సంబంధిత సబ్ డివిజనల్ పోలీస్ అధికారుల సూచనలబంధిత పోలీసు అధికారులు, పోలీస్ సిబ్బంది సహకారంతో ఆపరేషన్ త్రిశూల్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో గ్రామాలు, వార్డుల్లో ప్రజలతో సమావేశాలు నిర్వహించి విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా శక్తి టీమ్ సభ్యులు మహిళలకు శక్తి యాప్ గురించి వివరించి, మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను తెలియజేశారు. మహిళలపై సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు, దురుసు ప్రవర్తన వంటి ఘటనలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించినా, వేధింపులకు పాల్పడినా లేదా అత్యవసర పరిస్థితి ఎదురైనా వెంటనే 112 లేదా 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అదేవిధంగా చిన్నారులపై వేధింపులు, బాలల సమస్యలు లేదా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే 1098కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైన వారు ఆలస్యం చేయకుండా 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల నియంత్రణ గురించి మాదకద్రవ్యాలు వలన కలిగే నష్టాలు, రోడ్డు ప్రమాదాలు నివారణ కొరకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అవగాహన కల్పించడం జరిగింది. ప్రజలు ముఖ్యంగా ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లు, అనుమానాస్పద ఏపీకే ఫైల్స్, ఎన్టీల్ యాప్‌లు, గుర్తుతెలియని యాప్‌లు, ఫేక్ మెసేజ్‌లు విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే అనుమానాస్పద లింకులు లేదా మెసేజ్‌లను ఓపెన్ చేయరాదని, ఎటువంటి వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటిపిలు, పాస్‌వర్డ్‌లు ఇతరులతో పంచుకోరాదని తెలిపారు. మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ఏదైనా అనుమానాస్పద సంఘటన లేదా నేరం గురించి తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని శక్తి టీమ్‌లు ప్రజలకు సూచించారు. "అప్రమత్తతే రక్షణ నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కీలకం" అని శక్తి టీమ్‌లు ప్రజలకు అవగాహన కల్పించారు.

జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లకు, నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్

నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి





నంద్యాల క్రైం, అక్టోబర్ 4, (రిపబ్లిక్ న్యూస్):
జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ యాక్ట్, బైండోవర్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

హుసేనాపురంలో మాజీ ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం!

కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన సభ..

భారీగా తరలిరానున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు

ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 4 (రిపబ్లిక్ న్యూస్)
ఓర్వకల్లు: పాణ్యం నియోజకవర్గంలోని ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రజాప్రతినిధులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. నంద్యాల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది.నియోజకవర్గానికి చెందిన మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులను ప్రత్యేకంగా సన్మానించనున్నారు. పార్టీ కోసం గతంలో సేవలందించిన నాయకులను గౌరవించడం, వారి సేవలను గుర్తించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిర్వాహకులు తెలిపారు.అనంతరం పార్టీ ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణ, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, నాయకులుకార్యకర్తల మధ్య సమన్వయం, ప్రజా సమస్యలపై పోరాటం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించనున్నారు.అక్టోబర్ 6వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు హుసేనాపురం గ్రామంలో నిర్వహించనున్న ఈ సన్మాన సభకు నియోజకవర్గంలోని మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. భారీ స్థాయిలో ఏర్పాట్లు జరుగుతుండటంతో హుసేనాపురంలో రాజకీయ సందడి నెలకొంది.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com